



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
ఫిబ్రవరి 19, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## మహిళలకు తెలంగాణ సర్కార్ తీపి కబురు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, వార్త మిర్రర్: డ్వాక్రా మహిళలకు తెలంగాణ సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా నిలిపివేసిన డ్వాక్రా మహిళలకు రుణాలను తిరిగి ప్రారంభిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. భద్రాచలంలోని ఐటీడీఏ కార్యాలయంలో జరిగిన పాలకమండలి సమావేశంలో ఐటీడీఏ పరిధిలోని గిరిజనుల అభివృద్ధి కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. గత నాలుగేళ్లుగా ఐటీడీఏలో పాలకమండలి సమావేశం జరగలేదని, ఇప్పటి నుంచి ప్రతి 3 నెలలకు ఒకసారి సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఇప్పటికే మహిళలకు పెద్దపీట వేశామని పేర్కొన్న భట్టి విక్రమార్క.. ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని, త్వరలో డ్వాక్రా మహిళలందరికీ వడ్డీలేని రుణాలు అందిస్తామని తెలిపారు.

## తెలంగాణ అభివృద్ధికి మెగా ప్లాన్



**విజన్-2050 దిశగా ముందుకు: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**గత పాలకుల పకడ్బందీ ప్రణాళికలతో హైదరాబాద్ అభివృద్ధి**

**మెట్రోపాలిటన్ నగరాన్ని మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యం..**

**నగర శివార్లు అర్బన్, సెమీ అర్బన్, రూరల్ ప్రాంతాలుగా అభివృద్ధి**

**చైనా తరహాలో 10 నుంచి 15 శాటిలైట్ టౌన్‌షిప్‌ల ఏర్పాటు**

**ఫార్మాసిటీ ఒకేచోట కాకుండా ఫార్మా విలేజ్‌లు**

హైదరాబాద్, వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి మెగా మాస్టర్ ప్లాన్ అమలు చేయనున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. విజన్-2050 దిశగా ముందుకెళ్లాలని నిర్ణయిం చినట్లు చెప్పారు. గత 30 ఏళ్లుగా రాజకీయాలు ఎలా ఉన్నా అప్పట్లో పనిచేసిన సీఎంలు చంద్రబాబు, రాజశేఖరరెడ్డి, కేసీఆర్‌లు గత ప్రభుత్వాల నిర్ణయాలను మరింత పకడ్బందీ ప్రణాళికలతో అమలు చేయడం వల్లే ఔటర్‌రింగు రోడ్డు, అంతర్జాతీయ స్థాయి మిమానాశ్రయం, హైటెక్ సిటీ వంటివి అందుబాటులోకి వచ్చాయని అన్నారు. దేశమే కాకుండా ప్రపంచమంతా హైదరాబాద్ వైపు చూసే పరిస్థితి ఉందని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ దేశంలోనే ఐదవ మెట్రోపాలిటన్ సిటీగా గుర్తింపు పొందిందని చెప్పారు. దీన్ని మరింతగా అభివృద్ధి చేయాలన్నదే ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యమని, అందరి సలహాలు, సూచనలతో అందుకు తగిన ప్రణాళికలను రూపొందించి అమలు చేస్తామని తెలిపారు. తొందరపాటు చర్యలతో మేడిగడ్డ తరహాలో కానివ్వబోమని అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లిలోని నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతంలో రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన, అగ్నిమాపక సేవల ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు.

**ఫార్మా సిటీ స్థలంలో కొత్త నగరం**

'వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలోని ఓఆర్ఆర్, రీజనల్ రింగురోడ్డు మధ్య ఇటు, అటు ప్రాంతాలను ఎంపిక చేసి అర్బన్, సెమీ అర్బన్, రూరల్ ప్రాంతాలుగా విభజిస్తాం. చైనా తరహాలో 10 నుంచి 15 శాటిలైట్ టౌన్‌షిప్‌లను ఏర్పాటు చేస్తాం. వాటిల్లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తాం. ఫార్మాసిటీని రద్దు చేస్తామనే అపోహ ఉంది. అది నిజం కాదు. ఫార్మా సిటీకి కేటాయించిన స్థలంలో కొత్త నగరం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. ఒకేచోట ఫార్మాసిటీ అని కాకుండా విభిన్న ప్రాంతాల్లో కాలుష్య రహిత ఫార్మా విలేజ్‌లను ఏర్పాటు చేస్తాం. ఆస్పత్రులు, స్కూళ్ళు, షాపింగ్‌మాల్స్, ఇతర అన్ని రకాల సదుపాయాలుండేలా చూస్తాం..'

(మిగతా 2వ పేజీలో)




## తెలంగాణలో భారీగా డీఎస్పీల బదిలీలు..

హైదరాబాద్, వార్త మిర్రర్ : తెలంగాణలో అధికారుల బదిలీల పర్వం కొనసాగుతూనే ఉంది. ఇక, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. తాజాగా ఏకంగా 62 మంది డీఎస్పీలు బదిలీ అయ్యారు. వివరాల ప్రకారం.. తెలంగాణలో అధికారుల బదిలీల ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటికే ఐఏఎస్, ఐపీఎస్‌లతో పాటు వివిధ శాఖల్లోని పలువురు అధికారులను ట్రాన్స్‌ఫర్ చేయగా.. తాజాగా పోలీసు శాఖలో మరోసారి పెద్ద ఎత్తున బదిలీలు జరిగాయి. ఆదివారం 62 మంది డీఎస్పీలను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ క్రమంలో డీజీ ఆఫీస్‌లో వెయిటింగ్‌లో ఉన్న డీఎస్పీలందరికీ ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది. తాజా బదిలీలతో తెలంగాణలో ఇప్పటి వరకు 300 మంది డీఎస్పీలు ట్రాన్స్‌ఫర్ అయ్యారు. డీఎస్పీలతో పాటుగా హైదరాబాద్‌లో పలువురు ఏసీపీలను సైతం బదిలీ చేసింది. ఈ మేరకు హోంశాఖ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే పలు బదిలీలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే.

## రేపటి నుంచే బీజేపీ రథయాత్రలు



**నేడు చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయంలో ప్రచారవాహనాలకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పూజలు**

**5 క్లస్టర్లుగా 16 ఎంపీ సెగ్మెంట్ల పరిధిలో...**

**హాజరుకానున్న బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, కేంద్ర మంత్రులు**

2లో

## వచ్చే వంద రోజులు ఎంతో కీలకం: ప్రధాని



న్యూఢిల్లీ వార్త మిర్రర్ : బీజేపీ కార్యకర్తలు దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న బీజేపీ జాతీయ కౌన్సిల్ సమావేశాల రెండోరోజు కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకురావడానికి బీజేపీ పార్టీ కార్యకర్తలు ఎంతో కష్టపడుతున్నారని మోదీ అ?న్నారు. వచ్చే వంద రోజులు ఎంతో కీలకమని తెలిపారు. 18 ఏళ్లు నిండిన వారంతా 18వ లోక్‌సభ ఎన్నికలకు ఓటు వేయబోతున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేయాలని మోదీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో అత్యధిక సీట్లు బీజేపీ గెలుస్తుందని మోదీ తెలిపారు. సబ్ కా సాత్.. సబ్ కా వికాసే బీజేపీ లక్ష్యమని ఆయన గుర్తుచేశారు. పార్టీ శ్రేణులు ప్రతి ఇంటికి, ప్రతి ఓటరు వద్దకు చేరుకోవాలని సూచించారు. నవ భారత్ నిర్మాణం కోసం అందరం కలిసి పనిచేద్దామని పీఎం మోదీ అన్నారు. గత పదేళ్లలో దేశ రూపరేఖలు మారాయని ప్రధాని మోదీ అన్నారు. బీజేపీ భారీ మేజార్టీతో మళ్లీ అధికారంలోకి రాబోతోందని తెలిపారు. ఈ పదేళ్లలో అవినీతి రహిత పాలన అందించాని.. ఇంకా చాలా నిర్ణయాలు తీసుకోవల్సి ఉందన్నారు. తనకు రాజకీయాలు ముఖ్యం కాదని.. దేశమే ముఖ్యమని మోదీ అన్నారు. విపక్ష నేత కూడా బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేకు 400 స్థానాలు వస్తాయని అంటున్నారని తెలిపారు. దేశంలో ప్రభుత్వాలు మారుతుంటాయి.. కానీ వ్యవస్థలు అలాగే ఉంటాయని అన్నారు. అందుకే తమ పాలనలో పలు వ్యవస్థలను ప్రక్షాళన చేశామని తెలిపారు.

## కులగణన.. దేశానికి ఎక్స్‌రే: రాహుల్



ప్రయాగరాజ్/వయనాడ్, వార్త మిర్రర్: దేశ జనాభాలో ఓబీసీలు, దళితులు, గిరిజనులు కలిపి 73% వరకు ఉన్నప్పటికీ వారు యజమానులుగా ఉన్న కంపెనీల్లో టాప్- 200లో ఒక్కటి కూడా లేదని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ చెప్పారు. దేశానికి ఎక్స్ రే వంటి కులగణనతో ప్రతి ఒక్కటీ తేటతెల్లమవుతుందని చెప్పా రు. భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా ఆది వారం ప్రయాగ్‌రాజ్‌లో స్వరాజ్‌భవన్ వద్ద జరిగిన ర్యాలీలో మాట్లాడారు. ఎవరి జనాభా ఎంతో తెలియ డానికి కులగణన ఆయుధం వంటిది. దేశ సంపదలో మీ వాటా ఎంతో తెలుసుకోవచ్చు. దేశంలోని 73 శాతం జనాభా చేతుల్లో ఎంత సంపద ఉందో తెలుస్తుంది. ఈ కులాలకు సంబంధించిన ప్రతి ఒక్కటీ వెల్లడవుతుంది'అని రాహుల్ పేర్కొన్నారు. బడా పారిశ్రామికవేత్తల రుణాలను రద్దు చేసిన ప్రభుత్వం, రైతుల రుణాలను మాత్రం మాఫీ చేయదని విమర్శించారు. పారిశ్రామిక వేత్తలకుకోట్లాది రూపాయల రుణాలను క్షణాల్లోనే మంజూరు చేసే బ్యాంకులు, దళితులు, వెనుకబడిన కులాల వారిని మాత్రం దరిదాపుల్లోకి కూడా రానివ్వడం లేదని ఆరోపించారు. డబుల్ ఇంజిన్ సర్కారు అంటే అర్థం నిరుద్యోగులకు డబుల్ దెబ్బ అని యూపీలోని బీజేపీ సర్కారునుద్దేశించి రాహుల్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. రాహుల్ ఆదివారం ఉదయం కేరళలోని సొంత నియోజకవర్గం వయనాడ్‌లో పర్యటించారు. ఇటీవల ఏనుగుల దాడిలో మృతి చెందిన వారి కుటుంబాలను ఆయన పరామర్శించారు. వారికి అన్నివిధాలా అండగా ఉంటానని చెప్పారు. వారికి పరిహారాన్ని సాధ్యమైనంత త్వరగా ఇవ్వాలని అధికారులను కోరారు.




2లో

## మేడారం జాతరకు హెలికాప్టర్

**నేడు సేవలు షురూ.. హనుమకొండ నుంచి అందుబాటులోకి..**

# రేపటి నుంచే బీజేపీ రథయాత్రలు

## నేడు చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయంలో ప్రచారవాహనాలకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పూజలు

## 5 క్లస్టర్లుగా 16 ఎంపీ సెగ్మెంట్‌ల పరిధిలో... హాజరుకానున్న బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, కేంద్ర మంత్రులు



హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల శంఖారావానికి బీజేపీ సిద్ధమైంది. కేంద్రంలో మూడోసారి బీజేపీ అధికారంలోకి రావాలని, తెలంగాణలో పది ఎంపీ సీట్లలో గెలుపే లక్ష్యంగా విజయ సంకల్ప రథయాత్రలకు ఆ పార్టీ శ్రీకారం చుడుతోంది. ఈ నెల 20 నుంచి నాలుగు చోట్ల నుంచి ఈ రథయాత్రల ద్వారా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. ఈ యాత్రలు మార్చి 1న ముగించేలా ఏర్పాట్లు చేశారు. సోమవారం ఉదయం 9గంటలకు చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయం వద్ద విజయ సంకల్పయాత్ర ప్రచార రథాలకు పూజా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, ఎంపీలు బండి సంజయ్, కె.లక్ష్మణ్‌తోపాటు ముఖ్యనేతలు ఈటల రాజేందర్, డీకే.అరుణ, పార్టీ ఎమ్మెల్యేలు పాల్గొంటారు. ఐదో రథయాత్ర మాత్రం ఈ నెల 25న మొదలవుతుంది. హైదరాబాద్‌ను మినహాయించి 16 ఎంపీ స్థానాలను ఐదు క్లస్టర్లుగా విభజించిన విషయం తెలిసిందే. ఒక్కో క్లస్టర్ పరిధిలో మూడు నుంచి నాలుగు ఎంపీ సెగ్మెంట్లు ఉన్నాయి. ఐదు క్లస్టర్లకు చారిత్రక ప్రదేశాల పేర్లు పెట్టారు. కిషన్‌రెడ్డి సహా పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, బీజేపీ పాలిత సీఎంలు, కేంద్రమంత్రులు, జాతీయపార్టీ ముఖ్యనేతలు యాత్రల్లో పాల్గొంటారు.

# గుగ్గిళ్ల నుండి తంగాళ్లపల్లి ఈ రోడ్డుకు మోక్షము ఎప్పుడో?

## రోడ్డు వల్ల ఇబ్బందులు పడుతున్న వాహన దారులు, ప్రయాణికులు



వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 : సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని గుగ్గిళ్ల గ్రామము నుండి కోహెడ మండలంలోని తంగాళ్లపల్లి గ్రామముల మధ్య రోడ్డు పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది.దాదాపు 10 సంవత్సరాల క్రితం వేసిన రోడ్డు అప్పటి నుండి ఇప్పటివరకు ఈ రోడ్డు పరిస్థితి గురించి పట్టించుకున్న నాథుడే లేదు.రోడ్డు మొత్తం గుంతలు పడి ఈ దారిలో ప్రయాణం అంటేనే నరకాన్ని తలపించేలా ఉందని వాహన దారులు,స్థానికులు వాపోతున్నారు.ఈ రోడ్డుపై 5 గ్రామాల ప్రజలు నిత్యం ప్రయనిస్తుంటారని,వారిలో చాలా మంది ప్రయాణికులు గుంతల కారణంగా ప్రమాదాలకు గురైన సందర్భాలు ఉన్నాయని వాహనాల యజమానులు అంటున్నారు.ఈ సమస్య రెండు నియోజకవర్గాలకు సంబంధించిన కాబట్టి మానకొండూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,హుస్నాబాద్ నియోజక వర్గ ఎమ్మెల్యే, మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ స్పందించాలని,స్థానిక ప్రజలు,చుట్టుపక్కల గ్రామాల ప్రజలు,వాహన దారులు కోరుతున్నారు.

### ఎమ్మెల్యేలు దృష్టి సాధించాలి



ఈ రోడ్డు దుస్థితి మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, హుస్నాబాద్ ఎమ్మెల్యే,మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ స్పంచించాలి.రోడ్డు నిర్మాణం పై దృష్టి సాధించి ప్రజల అవాసరాలను,తీర్చాలని చుట్టూ 5 గ్రామాల ప్రజలు,ప్రయాణికుల ఇబ్బందులను దృష్టి సాధించి ప్రజల కష్టాలు తీర్చాలని గుగ్గిళ్ల గ్రామానికి చెందిన పంతంగి వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు.




# పాజిటివ్ ట్రెండ్‌లోనే నిఫ్టీ

అమెరికా వడ్డీరేట్ల త్వరితంగా తగ్గవని సంకేతాలిస్తూ అక్కడి ఆర్థిక గణాంకాలు బలంగా వెలువడుతున్నప్పటికీ భారత్‌తో సహా ప్రపంచ మార్కెట్లన్నీ ఒడిదొడుకులన్నప్పటికీ సానుకూలంగా ముగిశాయి. ఈ క్రమంలో ఎన్ఎస్ఈ నిఫ్టీ 50 గతవారం 1.19 శాతం పెరిగి 22,041 పాయింట్ల వద్ద ముగిసింది. ఇందుకు భారత్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గడం, పారిశ్రామిక ఉత్పత్తి పెరగడం సహకరించాయి. ఈ నేపథ్యంలో ఈవారం సైతం ట్రెండ్ పాజిటివ్‌గా ఉంటుందని విశ్లేషకులు పేర్కొన్నారు. నిఫ్టీ 20డీఎంఏ, 50 డీఎంఏ ఎగువన ముగియటం సానుకూల ట్రెండ్‌కు దోహదపడుతున్నదని సాంకో సెక్యూరిటీస్ సీఈవో జిమిత్ మోదీ చెప్పారు. ఇప్పటి వరకు ఏ వారంలో ముగియనంత గరిష్ఠ స్థాయిలో నిఫ్టీ ముగియటం పాజిటివ్‌నెస్‌ను సూచిస్తున్నదని యాక్సిస్ సెక్యూరిటీస్ రీసర్చ్ హెడ్ రాజేశ్ పాల్వియా తెలిపారు.

### నిఫ్టీ తక్షణ మద్ధతు 21,800

ఈవారం ఒడిదొడుకులు ఏర్పడితే తక్షణం 21,800 స్థాయి మద్దతు ఇవ్వవచ్చని 22,400 దిశగా కదలవచ్చని ఛాయిస్ బ్రోకింగ్ ఈడీ సుమిత్ బగాడియా అంచనావేశారు. ఈ వారం 22,222 స్థాయి నిరోధాన్ని కల్పించవచ్చని, ఆ స్థాయిని దాటితే 22,300 స్థాయిని అందుకోవచ్చునని జిమిత్ మోదీ విశ్లేషించారు. వీక్లి మద్దతు 21,650 వద్ద ఉన్నదన్నారు.

## టాటా పంచ్ వేరియంట్లు డిస్ కంటిన్యూ.. ఇదీ అసలు కథ..!




దేశీయ ఆటోమొబైల్ కంపెనీల్లో టాటా మోటార్స్ ఒకటి.. దేశంలోనే అత్యంత పాపులర్ మోడల్ ఎస్‌యూవీల్లో టాటా పంచ్ కూడా ఉంది. టాటా పంచ్ విషయమై టాటా మోటార్స్ కీలక నిర్ణయం తీసుకున్నది. ఇప్పటి వరకు తయారు చేస్తున్న 10 వేరియంట్ల పంచ్ మోడల్ కార్లను తొలగించనున్నది. వాటి స్థానే క్రియేటివ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, క్రియేటివ్ ఫ్లాగ్ షిప్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, క్రియేటివ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ వేరియంట్లను మార్కెట్లో ప్రవేశ పెట్టింది.డిస్ కంటిన్యూ చేస్తున్న టాటా పంచ్ కార్లలో కామో అడ్వెంచర్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, కామో అడ్వెంచర్ రిథం మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, కామో అడ్వెంచర్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్, కామో అకంప్లిష్డ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, కామో అడ్వెంచర్ రిథమ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్, కామో అకంప్లిష్డ్ డాజిల్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, కామో అకంప్లిష్డ్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్, కామో అకంప్లిష్డ్ డాజిల్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్, క్రియేటివ్ డ్యుయల్ టోన్, క్రియేటివ్ ఫ్లాష్ షిప్ ఎంటీ డ్యుయల్ టోన్ వర్షన్ వేరియంట్లు ఉన్నాయి.టాటా పంచ్ క్రియేటివ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ ధర రూ.8.85 లక్షలు (ఎక్స్ షోరూమ్), క్రియేటివ్ ఫ్లాగ్‌షిప్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ రూ.9.60 లక్షలు (ఎక్స్ షోరూమ్), క్రియేటివ్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ రూ.9.45 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతాయి. ఇటీవలే టాటా మోటార్స్ తన టాటా పంచ్ కారు ధరలు పెంచేసింది. దీని ప్రకారం వివిధ రకాల వేరియంట్ల ధరలు రూ.17 వేలు పెరిగాయి.ప్రస్తుతం టాటా పంచ్ కారు ధర రూ.6.13 లక్షల నుంచి రూ.10.20 లక్షల మధ్య (ఎక్స్ షోరూమ్) పలుకుతున్నాయి. హ్యుండాయ్ ఎక్స్‌సెంట్, సిట్రోన్ సీ3, రెనాల్ట్ కైగర్, నిసాన్ మ్యాగ్నైట్, మారుతి సుజుకి ఫ్రాంక్, మారుతి సుజుకి ఇగ్నిస్ మోడల్ కార్లతో టాటా పంచ్ పోటీ పడుతుంది.2021 అక్టోబర్‌లో టాటా పంచ్ కారు తొలిసారి భారత్ మార్కెట్లో ఆవిష్కరించారు. గతేడాది ఆగస్టులో ట్విన్ సిలిండర్ టెక్నాలజీతో పంచ్ ఐసీఎన్జీ కారు ఆవిష్కరించారు. మైక్రో ఎస్‌యూవీ కార్ల సెగ్మెంట్లో ట్విన్ సిలిండర్ టెక్నాలజీ ఐసీఎన్జీ కారు 'టాటా పంచ్' అత్యంత చౌక. దీని ధర రూ.7.22 లక్షల నుంచి ప్రారంభం అవుతుండగా, కిలో సీఎన్జీపై 26 కి.మీ మైలేజీ ఇస్తుంది. అత్యంత చౌక కారు టాటా పంచ్ ఐసీఎన్జీ 5-స్టార్ సేఫ్టీ రేటింగ్ కలిగి ఉంటుంది.



## పన్ను ఆదా పెట్టుబడులు సీనియర్ సిటిజన్ల కోసం ఉన్న మార్గాలేవి

ఆర్థిక ప్రణాళికలో ట్యాక్స్ సేవింగ్స్ కీలకం. సరైన పద్ధతిలో ముందుకెళ్తే ఆకర్షణీయ స్థాయి లో పన్నులను ఆదా చేసుకోవచ్చు. సాధారణంగానే సీనియర్ సిటిజన్లకు మరిన్ని అవకాశాలుంటాయి. వాటిలో..

ట్యాక్స్ సేవింగ్ ఎఫ్‌డీలు : ఆదాయ పన్ను (ఐటీ) చట్టంలోని సెక్షన్ 80సి కింద ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డీ)ల్లో పెట్టుబ డులకు పన్ను మినహాయింపున్నది. ఏటా రూ.1.5 లక్షలదాకా పన్ను ఆదా చేసుకోవచ్చు. పైగా బ్యాంకుల్లో ఎఫ్‌డీలకు వృద్ధులకైతే అదనపు వడ్డీ కూడా ఉంటుంది. అలాగే నెల, 3 నెలలు, వార్షిక ప్రాతిపదికన నగదునూ పొందవచ్చు.

పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ : సీనియర్ సిటిజన్లకు పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్) కూడా ఆకర్షణీయమైన పెట్టుబడి సాధనాల్లో ఒకటి. ఇదో సురక్షిత పెట్టుబడి మార్గం. పీపీఎఫ్‌ల్లో పెట్టుబడి ఏటా రూ.1.5 లక్షలదాకా పన్ను ఆదాకు అవకాశాన్నిస్తుంది. పీపీఎఫ్ ఖాతా పరిమితి 15 ఏండ్లు.

ట్యాక్స్ ఫ్రీ బాండ్లు : ట్యాక్స్ ఫ్రీ బాండ్లలో పెట్టుబడి పెట్టేవారికి చెల్లించే వడ్డీకి పన్ను మినహాయింపు ఉంటుంది. ప్రభుత్వ రంగ కార్యక్రమాలు, ప్రభుత్వ సంస్థలు, మున్సిపల్ కార్పొరేషన్లు, ఇతర మౌలిక సదుపాయాల సంస్థలు ఈ బాండ్లను ప్రభుత్వం తరఫున జారీ చేస్తాయి. కాబట్టి ఇదో భద్రత కలిగిన పెట్టుబడి సాధనం.

ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీములు : ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీము (ఈఎల్ఎస్ఎస్)లు కూడా అద్భుతమైన పన్ను ప్రయోజనాలకు నెలవు. తక్కువ రిస్కుతో ఎక్కువ రాబడులను అందుకోవచ్చు. ఇక ఐటీ చట్టంలోని సెక్షన్ 80సి కింద ఏటా రూ.1.5 లక్షలదాకా పన్ను ఆదా చేసుకోవచ్చు. అయితే వీటిల్లో లాకిన్ పీరియడ్స్ ఉంటాయి.

# తెలంగాణ అభివృద్ధికి మెగా ప్లాన్

అని సీఎం తెలిపారు. 'మెట్రో రైలు సౌకర్యం మరింత మందికి చేరువలో ఉండేలా చేయాలనే సంకల్పంతో కొత్త మార్గాలను రూపొందించాం. మొదటగా ఎయిర్‌పోర్టుకు, మియాపూర్ నుంచి ఆర్టీసీ పురం వరకు, రాయదుర్గం నుంచి గచ్చిబౌలి కూడలి మీదుగా అమెరికన్ కాన్సులేట్ భవనం వరకు మెట్రో ఏర్పాటు చేయాలని సంకల్పించాం. ఆర్ఆర్ఆర్ నిర్మాణ సమయంలో చుట్టూ రైలు సౌకర్యం ఏర్పాటు చేసేలా చూస్తాం..'అని రేవంత్ చెప్పారు.

### ఫైర్ విభాగంలో ఖాళీల భర్తీ

'ప్రపంచంలో ఎక్కడైనా ల్యాండ్ మార్క్‌లు నిర్మించేది బిల్డర్లు, కాంట్రాక్టర్లే. వారి సమస్యలు ఏమి ఉన్నా పరిష్కరించేందుకు, వారికి అందుబాటులో ఉండేందుకు సిద్ధం. నగరాభివృద్ధిలో ఫైర్ విభాగం పాత్ర ఎంతో ఉంది. 50-60 అంతస్తుల భవనాలకు ఎన్ఓసీ ఇవ్వడంలో వారి పాత్ర కూడా ఉంటుంది. కానీ వారికి భవనం లేకపోవడం విడ్డూరం. క్రెడాయ్ (భారత రియల్ ఎస్టేట్ డెవలపర్స్ సంఘాల సమాఖ్య) ముందుకొచ్చి భవన నిర్మాణం చేపట్టడం అభినందనీయం. క్రెడాయ్ వారి సమస్యలు పరిష్కరించేందుకు సిద్ధం. ఫైర్ విభాగంలో ఖాళీలన్నీ భర్తీ చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటాం. పోలీస్ విభాగం తరహాలో ఫైర్ సిబ్బంది అందరికీ న్యాయం చేసేలా చూస్తాం..'అని రేవంత్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పి.మహేందర్‌రెడ్డి, క్రెడాయ్ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి, ఫైర్ విభాగం అదనపు డీసీ నాగిరెడ్డి, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మేడారం జాతరకు హెలికాప్టర్

ఏటూరునాగారం/ఎస్ఎస్ తాడ్వాయి: మేడారం మహాజాతరకు వచ్చే భక్తుల కోసం పర్యాటక శాఖ హెలికాప్టర్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. బెంగళూరుకు చెందిన తుంబి ఏవియేషన్ సంస్థ ట్యాక్సీ హెలికాప్టర్‌ను నడుపుతోంది. ఈ సేవలు నేటి(ఆదివారం) నుంచి ప్రారంభం కానున్నాయి. హనుమకొండలోని సెయింట్ గ్యాబ్రియల్ స్కూల్ మైదానం నుంచి మేడారం వరకు సేవలందిస్తుంది.

### చార్జీలు ఇలా...

ఒక్కో ప్యాసింజర్ (అప్ అండ్ డౌన్)కు వీఐపీ దర్శనం రూ. 28,999, జాతరులో ఏరియల్ వ్యూరైడ్ ఒక్కొక్కరికి రూ.4,800.

### బుకింగ్ ఇలా..:

హెలికాప్టర్ టికెట్ బుకింగ్, ఇతర వివరాల కోసం 74834 33752, 94003 99999 సెల్ నంబర్లలో సంప్రదించవచ్చు. ఆన్‌లైన్‌లో info@helitaxi. com ద్వారా బుకింగ్ చేసుకోవచ్చు. ఈ సేవలు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, పర్యాటక శాఖ పర్యవేక్షణలో కొనసాగుతాయి.




# ఎస్‌బీఐ కస్టమర్లకు శుభవార్త..

## ఆ రెండు పథకాలు ఇక ఈజీగా..

దేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తమ కస్టమర్లకు చక్కని అవకాశాన్ని కల్పించింది. ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన , ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన పథకాలకు కస్టమర్లు తామంతట తామే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని ప్రకటిచించింది. ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కింద బీమా చేసుకున్న వ్యక్తి ఆకస్మికంగా మరణించిన సందర్భంలో పాలసీదారు కుటుంబానికి రూ. 2,00,000 లభిస్తాయి.ఇది ప్యూర్-టర్మ్ ఇన్సూరెన్స్ ప్లాన్ కాబట్టి ఎలాంటి మెచ్యూరిటీ లేదా సరెండర్ ప్రయోజనాన్ని అందించదు. ఇక ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన అనేది ప్రమాద బీమా పథకం. ఇది ప్రమాదవశాత్తు మరణం, ప్రమాదం కారణంగా వైకల్యం కలిగినప్పుడు ప్రయోజనం అందిస్తుంది. ఇది ప్రాథమికంగా ఒక సంవత్సరానికి ఉంటుంది. ఆ తర్వాత ప్రతి సంవత్సరం పునరుద్ధరించుకోవచ్చు. అర్హులైన పౌరులందరికీ బీమా కవరేజీని విస్తరించడం, ప్రతి వ్యక్తికి ఆర్థిక భద్రత కల్పించడం అనే విస్తృత జాతీయ లక్ష్యానికి అనుగుణంగా ఈ డిజిటల్ ఎన్‌రోల్‌మెంట్ ఉంటుందని ఎస్‌బీఐ బ్యాంక్ పేర్కొంది. స్వీయ-చందా మార్గంలో కస్టమర్‌లు బ్రాంచ్ లేదా కస్టమర్ సర్వీస్ పాయింట్‌ను సందర్శించకుండానే వారి సౌలభ్యం మేరకు ఆన్‌లైన్‌లోనే ఈ స్కీమ్‌ల కింద నమోదు చేసుకోవచ్చు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేటప్పుడు కస్టమర్‌లు తమ ఖాతా నంబర్, పుట్టిన తేదీని జన్ సురక్ష పోర్టల్‌లో ఎంటర్ చేయాలి. అలాగే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను వారి ప్రాధాన్య బ్యాంక్‌గా ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. ఈ దశలను పూర్తి చేసి ప్రీమియం చెల్లించిన వెంటనే ఇన్సూరెన్స్ సర్టిఫికెట్ జనరేట్ అవుతుంది.

## పురోగతిలో భారత్.. వారికే ఉద్యోగావకాశాలు



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో చాలామంది ఉద్యోగులు తమ ఉద్యోగాలను కోల్పోతున్నప్పటికీ.. ఇందులో నైపుణ్యం కలిగిన వారికి మాత్రం బోలెడన్ని అవకాశాలు లభిస్తున్నాయి. ఇతర దేశాలతో పోల్చుకుంటే.. ఏఐలో భారత్ గణనీయమైన వాటా కలిగి ఉంది.ఏఐ టెక్నాలజీని బాధ్యతాయుతంగా అభివృద్ధి చేయడం కోసం మాత్రమే కాకుండా, నైపుణ్యాలను ఎలా పెంచుకోవాలో కూడా పరిశ్రమతో భాగస్వామ్యం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇందులో భాగంగానే కొన్ని రోజులకు ముందు కేంద్ర ఆర్థికమంత్రి కూడా మారుతున్న టెక్నాలజీలో నైపుణ్యం పెంపొందించుకోవాలి.. లేకుంటే ఉద్యోగాలకు గ్యారెంటీ ఉండదని స్పష్టం చేశారు. ఏఐ ఆవశ్యకత గురించి ఐబీఎమ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ పటేల్ మాట్లాడుతూ.. ఏఐతో ఆత్మ నిర్భర్ లక్ష్యం సాధించాలంటే ప్రపంచంలో ఏఐ వినియోగం, ఆవిష్కరణలకు భారత్ కేంద్రంగా మారాల్సిన అవసరం ఉందన్నారు. ఏఐ టెక్నాలజీలో పురోగతి సాధించాలంటే పాలసీ విధానాల రూపకల్పన, పెట్టుబడులు మాత్రమే కాకుండా స్కిల్స్ కూడా చాలా అవసరమని స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రపంచంలోని చాలా దేశాలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ ఉపయోగించుకుంటున్నాయి. భారతదేశంలో కూడా ఈ టెక్నాలజీ మరింత విస్తృతంగా వ్యాపిస్తుంది. కొన్ని సంస్థలు కూడా ఈ టెక్నాలజీలో తమ ఉద్యోగులకు ట్రైనింగ్ వంటివి ఇవ్వడానికి సన్నద్ధమవుతున్నారు.



## మేడారం జాతర సందర్భంగా బస్సుల కొరతను ప్రజలు అర్థం చేసుకోవాలి

### యాదగిరిగుట్ట డిపో మేనేజర్ బి శ్రీనివాస్ ప్రకటన

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ రాష్ట్ర మహా కుంభమేళమైన మేడారం జాతర ను పురస్కరించుకుని యాదగిరిగుట్ట డిపో నుండి 60 బస్సులు, 160 మంది ఉద్యోగులు జాతర స్పెషల్ డ్యూటీ పై వెళుతున్న కారణంగా ప్రయాణికులు అర్థం చేసుకొని, సహకరించాలని యాదగిరిగుట్ట డిపో మేనేజర్ బి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 18 నుండి 25 వరకు వారం రోజుల పాటు యాదగిరిగుట్ట డిపో పరిధిలో కేవలం 30 బస్సులు మాత్రమే నడుస్తాయని ఆయన తెలిపారు. బస్సుల, సిబ్బంది కొరత వల్ల కలిగే అసౌకర్యాన్ని ప్రయాణికులు, విద్యార్థులు,పరిసర గ్రామాల ప్రజలు, యాదగిరిగుట్ట దైవదర్శనం కోసం వచ్చే భక్తులు అర్థం చేసుకొని, ఆర్టీసీ కి సహకరించాలని ఆయన కోరారు



## గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 18ఆదివారం ఈ రోజు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జగిత్యాల జిల్లా లోని సారంగాపూర్ మండల కమిటీ సమావేశ%శీ% జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి పులి మల్లేశం హాజరవుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పై మాట్లాడారు. గత ప్రభుత్వం మన సమస్యలు మూడూ రోజులలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చి మోసము చేసి ఎన్నికలలో కి వచ్చింది. మొదటి సారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యములో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ, సీతక్క లను కలిసి మనసమస్యలను వారిదృష్టికి తీసుకువెళ్లి న సందర్భంగా మంత్రి స్పందించి మీ సమస్యలు మాదృష్టిలో ఉన్నవి ఇది కొత్త ప్రభుత్వం కావున మాకు కొంత సమయము ఇవ్వండి అంటూ హామీ ఇచ్చినారు. అనంతరం కార్మికుల సమస్యలు, వేతనాలు పై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో గత మూడు నెలల నుండి ఐదు నెలల పై వేతనాలు పెండింగులో ఉన్నవి కొన్ని పంచాయతీలో వేతనాలు చెక్కులు కొట్టిన ఇప్పటి వరకు వేతనాలు అందలేదు. కావున వేతనాలు కొట్టనివి, పంచాయతీలో వేతనాలు కొట్టి కార్మికులకు వేతనాలు అందించి న్యాయము చేయగలరని, ఈ వేతనాలు. పై, గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు చొరవ చూపాలని, ఈ కార్మికులు వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో పులి మల్లేశం జిల్లా కార్యదర్శి, గజ్జెల గంగలచన్న, నిర్మల,గంగమ్మ ,ఉస్కే లచయ్య, సి, లచయ్యా, రాజన్న,లచ్చం,లక్ష్మి, పోసవ్వ పాల్గొన్నారు.



## హెచ్ఐవి ఎయిడ్స్ పై కళాజాత అవగాహన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 18

తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిఎంహెచ్ఓ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కార్యక్రమంలో జన జాగృతి కళావేదిక కళాబృందం రాయికల్ పట్టణం లోని గాంధీ చౌక్ వద్ద కళాకారులు పల్లె సుద్దులు పాటలు మాటలతో ప్రజల్ని చైతన్య పరిచారు. కళాబృంద కళాకారులు గడ్డం రమేష్, గంగాధర్ నాయక్, కునమల్ల సుమన్, డప్పు స్వామి, రూప ప్రదర్శన ఇచ్చారు. సమాజంలో అన్ని మారుతున్న తరుణంలో మన ఆరోగ్యం పట్ల అజాగ్రత్త వహిస్తున్నాము. కచ్చితంగా ఐ సి టి సి కేంద్రానికి వెళ్లి అందరు పరీక్షలు చేయించుకుని ఆరోగ్యవంతంగా ఉండాలని కళాకారులు తెలిపారు.




## శ్రీ సరస్వతి శిశు మందిర్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

వార్త మిర్రర్: జగిత్యాలజిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 18 జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ 1997 -98 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జిల్లా కేంద్రంలోని సంగీత్ బాంకెట్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పాఠశాలతో తమకున్న మధురానుభూతులను గుర్తుచేసుకొని ఉల్లాసంగా గడిపారు గత 26 సంవత్సరాల క్రితం పాఠశాలలో తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సత్కరించారు తమ బాల్యం నాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఒకరికొకరు తమ కుటుంబాల నేపథ్యాలను పరిచయం చేసుకొని ఒకరికొకరు అభినందనలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ఎస్ లక్ష్మి, ఎం. త్రిపుర ఆరు శోభ రాణి పి విశ్వప్రసాద్, నరేందర్ ఆత్మ చరణ్ రావు,నర్సయ్య పి కృష్ణ ప్రసాద్మో తె ఉమాకాంత్, సిరిసిల్ల.రాజేంద్ర శర్మ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు పూర్వ విద్యార్థి లక్ష్మీకాంత్ మిమిక్రీ తో ఆహుతులను అలరించారు



## కొండాపూర్ గ్రమంలో పూడిక తొలగింపు

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 18 : జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఊర చెరువులోనికి వరద కాలువ తూమ్ ద్వారా వచ్చే నీటి కాలువలో ఇసుక, మట్టితో కాలువ మూసుకుపోయి గ్రామ చెరువులోకి నీటి ప్రవాహం రాకుండా అడ్డుకొని ఉండటంతో అట్టి ఉసికె, మట్టిని ఆదివారం రోజున కొండాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ముస్కం జలంధర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు లింగంపల్లి లక్ష్మీ పతి,లింగంపల్లి భూమేష్,పాతాళ ప్రభాకర్, పిట్టల రాజు,పాకాల గణేష్, ముస్కం క్రాంతి,ముస్కం నాగరాజు,బద్దం గంగారెడ్డి,గొల్లపల్లి లచ్చం, ముష్కం కృష్ణ గౌడ్, శ్రమదానం చేసి కలువలోని ఇసుకే, మట్టిని తొలగించి కాలువ ద్వారా గ్రామ చెరువుకు నీళ్లు అందించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఈ ఈ సంతు ప్రభాకర్ రావు,ఏ ఈ ఉష సింగ్,వర్క్ ఇన్స్పెక్టర్ ఎండి హర్షత్, గ్రామ మాజీ వార్డ్ మెంబర్ గణేష్, కమ్యూనిస్ట్ పార్టీ నాయకుడు గంగరాజం,మేనేని ప్రభాకర్ రావు మైనారిటీసెల్ ఎండి జాఫర్ లు అభినందించారు.



## రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ను సన్మానించిన శేరి అనంత్ రెడ్డి

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 18: (వార్త మిర్రర్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా వరంగల్ మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య నియమితులయ్యారు. ఆదివారం శంకర్‌పల్లి మున్సిపాలిటీకి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు షేరి అనంత్ రెడ్డి సిరిసిల్ల రాజయ్య నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు సంకేపల్లి సుధీర్ రెడ్డి ని, షేర్‌ఇట్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు ఏర్పాటు: మున్సిపల్ చైర్మన్

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 18: (వార్త మిర్రర్ న్యూస్): వేసవిలో దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం చలివేంద్రాన్ని పట్టణ పరిధిలో గోల్డెన్ మినీ గూడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్ తో కలిసి చైర్మన్, ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండె ఎండల్లో పాదచారులకు, ప్రజలకు దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన దాతలకు చైర్మన్, ఎంపీపీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్వేతా పాండురంగారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ దండు సంతోష్, నాయకులు తాజ్జుద్దీన్ పాల్గొన్నారు.

## శాంతి భద్రతల విషయంలో రాజీవద్దు

### కె ఎల్ ఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మహేశ్వరం నూతన ఎసిపి ఉమామహేశ్వర్ రావు



మహేశ్వరం వార్త మిర్రర్ ప్రతినిధి ఫిబ్రవరి 18 : మహేశ్వరం నూతన ఎసిపి గా ఉమామహేశ్వరరావు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ నాయకులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (%ఖ=%)ను తుక్కుగూడ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థ మెరుగు కోసం కృషి చేయాలని సూచించారు



## పాడి రైతు కూతురు వివాహానికి మట్టెలు, మంగళ సూత్రం అందజేత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 18

కరీంనగర్ డైరీ అధ్వర్యంలో రాయికల్ మండలం రామాజిపేట గ్రామానికి చెందిన పాడి రైతు బేతి ఆనంద రెడ్డి - భాగ్య ల కూతురు వివాహానికి చలిమెడ రాజేశ్వర్ రావు కరీంనగర్ డైరీ ఛైర్మెన్ మట్టెలు, మంగళ సూత్రం అంద జేశారు, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అంబల్ల రాజారెడ్డి. అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మీపతి, బిసియు ఇంఛార్జి రాధాకృష్ణ, సూపర్ వైజర్ భరతపు రాజేష్, కార్యదర్శి బెక్కెం సుధాకర్, రాంరెడ్డి, లక్ష్మారెడ్డి, మల్లారెడ్డి, స్వామి రెడ్డి పాల్గొన్నారు.



## అనుమానస్పద స్థితిలో అగ్ని ప్రమాదానికి గురైన కొట్టం (పశువుల పాక)

వార్త మిర్రర్ కథలాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 18

జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం తాండ్రియాల గ్రామంలో ఆదివారం రోజున బద్దం గంగారెడ్డి (48) చెందిన కొట్టం లో అనుమానస్పద స్థితిలో అగ్ని ప్రమాదం సంబవించడంతో పూర్తిగా దగ్ధం అయ్యింది. ఇదే సమయంలో అందులో పశువులు లేకపోవడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు.ఈ సమయంలో స్థానికంగా అందుబాటులో ఉన్న రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున దుర్ఘటన స్థలానికి చేరుకొని నీళ్లతో ఆర్పాటంతో పెద్ద ప్రమాదమే తప్పిందని చెప్పవచ్చు. అయితే చుట్టుప్రక్కల ఇండ్లకు అగ్ని శిలలు వ్యాపించకుండా ప్రజలు తీవ్రంగా కృషి చేశారు. అలాగే అగ్ని మాపాక సిబ్బంది కి సమాచారం ఇవ్వడంతో వారు కూడా తగిన సహాయ సహకారాలు అందించారు.ఈ విషయమై బద్దం గంగారెడ్డి ని సంప్రదించగా సుమారుగా 6 లక్షల వరకు ఆస్తి నష్టం సంబవించిందని చెప్పారు.




## నూతన డీఎస్పీ కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, ఫిబ్రవరి :-18 (వార్త మిర్రర్) మిర్యాలగూడ డివిజన్ నూతన డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్ రాజును డీఎస్పీ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఈ సందర్భంగా మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో శాంతి భద్రతలు కాపాడేలా తమ విధులు నిర్వర్తించాలని, పట్టణంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక నిఘా పెట్టాలి అన్నారు.ముఖ్యంగా చాలా మంది యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారని యువతపై ప్రత్యేక దృష్టి పెట్టి మన మిర్యాలగూడని గంజాయి రహిత నియోజకవర్గంగా తీర్చి దిద్దాలని , వారికి సహకరించే వారు ఎవ్వరు ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దానికి మా సహకారం ఎల్లప్పుడూ ఉంటాయని, అన్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, దేశిడి శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల కోసం ఆరోగ్య పరీక్షలు ఎఎల్ఓ మంజుల

మిర్యాలగూడ, ఫిబ్రవరి 18:-( వార్త మిర్రర్) కార్మికులు తరచు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని మిర్యాలగూడ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మంజుల అన్నారు. భవన నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మికులకు సిఎస్సి హెల్త్ కేర్ అండ్ వెల్నెస్ సర్వీసెస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో స్థానిక మునిసిపల్ కార్యాలయ ఆవరణలో సంపూర్ణ ఆరోగ్య పరీక్షలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ నిర్మాణ రంగాల్లో పని చేస్తున్న కార్మికులు ఆరోగ్య కర, సురక్షితంగా పనులు చేయాలంటే ముందస్తుగా ఆరోగ్య పరీక్షలు అవసరమని ఆమె అన్నారు. అనారోగ్యాన్ని ముందుగానే తెలుసుకుని ఆరోగ్యంగా ఉండవచ్చని కార్యక్రమంలో కో ఆర్డినేటర్ రమేష్, డాక్టర్ రాకేష్, సిసి మల్లేష్, టెక్నీషియన్లు పాల్గొన్నారు.



## విద్యుత్ ఘాతానికి మరణించిన వ్యక్తి కుటుంబానికి 2 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును అందించిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం వార్త మిర్రర్ ప్రతినిధి ఫిబ్రవరి 18 : మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ 40 వ డివిజన్ కంటెస్టడ్ కార్పోరేటర్ దయానంద్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈ రోజు జిల్లెలగూడ కమలానెహ్రూనగర్ కాలనీ 40డివిజన్ కు చెందిన పులకరం శ్రీను ముదిరాజ్ విద్యుత్ ఘాతానికి గురై అకాల మరణం చెందిన కారణంగా టిఆర్ఎస్ పార్టీ తరుపున 2 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును గౌరవనీయులు శ్రీమతి సబితా ఇంద్రా రెడ్డి గారి ద్వార అందించడం జరిగింది.. అలాగే విద్యుత్ సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడ నుండి కూడా ఆర్థిక సహాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చి ,డబుల్ బెడ్ రూం కూడా అందేలా కుటుంబానికి అండగా ఉంటానని హామి ఇవ్వడం జరిగింది.. ఇట్టి కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మీర్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి,డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి ,ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్ అనిల్ కుమార్ యాదవ్, మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు




## ప్రతిభ పరీక్షలను విద్యార్థులందరు సద్వినియోగం చేసుకోవాలి

## మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లేష్, టూ టౌన్ ఎస్ఐ కృష్ణయ్య

మిర్యాలగూడ, ఫిబ్రవరి 18:-( వార్త మిర్రర్) ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా టాలెంట్ టెస్ట్ పరీక్షను మిర్యాలగూడ పట్టణ బకాల్వాడ జడ్పి హై స్కూల్లో ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ డబ్బికార్ మల్లేష్, మిర్యాలగూడ టూ టౌన్ ఎస్ఐ కృష్ణయ్య హాజరై ప్రశ్నపత్రాలు విడుదల చేశారు. ఎస్ఐ కృష్ణయ్య, మాజీ వైస్ చైర్మన్ డి. మల్లేష్ మాట్లాడుతూ విద్యార్థులందరూ భవిష్యత్తులో జరగబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షల కంటే ముందు ఇలాంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ ఎప్పుడు పోరాటాలకే కాకుండా ఇలాంటి ప్రతిభా పరీక్షలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. విద్యార్థులందరూ ఈ పోటీ ప్రపంచంలో నిలబడాలంటే కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని ఇలాంటి ప్రతిభ పరీక్షల్లో ప్రతి ఒక్కరూ మంచి ప్రతిభ కనబరిచి భవిష్యత్తులో జరగబోయే పదో తరగతి పరీక్షల్లో మంచి పాయింట్స్ సాధించాలన్నారు. విద్యార్థులందరూ శ్రమించి చదివితే విజయం అనేది బానిసవుతుందని పిలుపునిచ్చారు. ఇలాంటి ప్రతిభ పరీక్షల్లో పాల్గొనడం వల్ల ఇప్పటివరకు ఎంత చదివాము ఇంకా ఏవిధంగా చదివితే విద్యార్థులు అనుకున్న గోలు చేరడం కోసం ఉపయోగ పడుతుందో తెలుసుకోని ఆవిధంగా కష్టపడి చదవాలని తెలుస్తుందన్నారు. పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ అడ్వాన్సుగా శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు మత్తు పదార్థాలు, మారకద్రవ్యాలు, గుట్కా, పాను లాంటి చెడు అలవాట్లను దరిచేరనీయకుండా మంచి క్రమశిక్షణ భావంతో మెలగాలని కోరారు. విద్యార్థులు అందరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఖచ్చితంగా విజయం సాధించవచన్నారు. మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం చెప్పినట్టు కలలను కంటూ సాకారం చేసుకునే విధంగా విద్యార్థుల కృషి ఉండాలన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 1,500 మంది విద్యార్థులు పరీక్ష రాయడం జరిగిందన్నారు. పదో తరగతి పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి మంచి పారితోషకాలు అందిస్తామన్నారు. విద్యార్థులందరూ ఇప్పుడున్న సమయం మొత్తం పరీక్షల సమయం కాబట్టి సమయాన్ని వృధా చేయకుండా బాగా కష్టపడి చదవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో జరగబోయే పదో తరగతి పరీక్షలు మంచి మార్కులు సాధించి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొస్తూ మీరు పుట్టిన గ్రామానికి మండలానికి జిల్లాకి మంచి పేరు తీసుకురావాలన్నారు. భవిష్యత్తులో ఎస్ఎఫ్ఐ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.కార్యక్రమంలో కేఎల్ఎన్ విద్యా సంస్థల కరస్పాండెంట్ కిరణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ యుటిఎఫ్ మిర్యాలగూడ మండల బాధ్యులు శ్రీనివాసులు, రాజు, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు జగన్, వదుధ్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు నుమన్ ప్రసన్న నాయకులు నగపుష్పా, అఖిల్, అనిల్, సాయి, సమీర్, రవి, జగదీష్, యశ్వంత్ రాఖీ పాల్గొన్నారు.




## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి ఫిబ్రవరి18:మేడిపల్లి మండలంలోని తొంభరావుపేట గ్రామంలో ఆదివారం రోజున 5 లక్షల రూపాయల ఈ జి ఎఫ్ నిధులతో నిర్మించే సిసి రోడ్ నిర్మాణ పనులకు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ శంకుస్థాపన చేశాడు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి, భీమారం మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ లు ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి లు వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జలంధర్ రెడ్డి,అధికార ప్రతినిధి చేవూరు నాగరాజ్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సాయిని గంగారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మార్గ ర్సిరెడ్డి,బీసీ సెల్ ప్రెసిడెంట్ మాధవినోద్,జనరల్ దానిసెట్టి రాజన్న, కార్యకర్తలు, మహిళలు ప్రజలు పాల్గొన్నారు.



## కె ఎల్ ఆర్ సమక్షంలో బీఆర్ఎస్ నుంచి తిరిగి కాంగ్రెస్ గూటికి చేరిన మాజీ మహేశ్వరం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఢిల్లీ శ్రీధర్

మహేశ్వరం వార్త మిర్రర్ ప్రతినిధి ఫిబ్రవరి 18 : ఈ రోజు మాజీ ఎమ్మెల్యే మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మ రెడ్డి,జిల్లా అధ్యక్షులు చల్ల నర్సింహా రెడ్డి,మాజీ జెడ్పిటిసి తెలంగాణ ప్రచార కమిటీ మెంబెర్ ఏనుగు జంగారెడ్డి, సీనియర్ నాయకులు చిరిగింత నర్సింహా రెడ్డి, మాజీ అధ్యక్షులు సభవత్ కృష్ణ నాయక్, మాజీ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుప్రోలు రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం సెక్రటరీ మాజీ యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్,లేమూర్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు గుల్వి జంగయ్య, సీనియర్ నాయకులు గుల్వి దేవేందర్, M. R. P. S మండల్ అధ్యక్షులు ముచర్ల నర్సింహా తో పాటు సుమారు 80 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. పార్టీ లో చేరిన నాయకులు మహమ్మద్ రహీమ్, ధన్నారం రవీందర్, గోల్కొండ సుధాకర్, గంగరి నర్సింహా, గుల్వి అశోక్ జంగిలి ఇస్తరి ఇంకా చాలా మంది కార్యకర్తలు కలవడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యం గా పని చేస్తామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో ప్రచార కమిటీ మెంబెర్ సరికొండ మల్లేష్,వైస్ %వీ. ౹ా. ౹ా% శమంతా ప్రభాకర్ రెడ్డి, మండల్ కోఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్, మాజీ సర్పంచ్ గూడూరు కొండారెడ్డి, సీనియర్ నాయకులు అండ్గుల సత్యనారాయణ, సరికొండ జగన్, మాజీ సోషల్ మీడియా అధ్యక్షులు సిదేశ్వర్ గౌడ్, బాకీ నవీన్, ఈర్లపల్లి శ్రీకాంత్ రెడ్డి, మదన్ పాలు రెడ్డి, బుక్క పాండురంగ రెడ్డి, వరికుప్పల బాబు, విస్లావత్ శ్రీకాంత్,మూల ఇంద్ర రెడ్డి,బొక్క భూపాల్ రెడ్డి మంచాల భాస్కర్, గూడూరు రవీందర్ రెడ్డి, గోపిరెడ్డి సత్యనారాయణ రెడ్డి,కాషాంశెట్టి కిషన్, వంగ పవన్,మంగలి మల్లయ్య,రాకేష్ గౌడ్, గౌడ్,మిగడి శేఖర్, గోపిరెడ్డి బలవంత్ రెడ్డి,అంజిరెడ్డి, తొండుపల్లి గిరి, సాయికిరణ్ గౌడ్, పోలేమోని ప్రవీణ్, రఘునందన్,పాముల కృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది



## ఎంపి ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ కనుమరుగు మీర్పేట్ కార్పొరేటర్ నరేందర్ (నందు) కె ఎల్ ఆర్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక

మహేశ్వరం వార్త మిర్రర్ ప్రతినిధి ఫిబ్రవరి 18 : పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ కనుమరుగు అవుతుందని జోస్యం చెప్పారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. మీర్పేట్ కార్పొరేటర్ నరేందర్ కుమార్ (నందు) సహా పలువురు కాంగ్రెస్ లో చేరారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తామని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ లో చేరి... తమ ప్రాంతాల అభివృద్ధికి పాటు పడాలని కోరారు కేఎల్ఆర్. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట కార్పొరేషన్ నాయకులు చిగురింత నర్సింహారెడ్డి, వంగేటి ప్రభాకర్ రెడ్డి సహా మీర్పేట్, బడంగ్పేట్ కార్పొరేషన్ నాయకులు పాల్గొన్నారు.




## నిరూపయోగంగా మారిన తాండ్రియాల ఎక్స్ రోడ్డు బస్ షెల్టర్

వార్త మిర్రర్ కథలాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 18జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం తాండ్రియాల ఎక్స్ రోడ్డు లో గల బస్ షెల్టర్ ప్రయాణికులకు అందుబాటులో లేక నిరూపయోగంగా మారిందని చెప్పాలి. ఎందుకంటే బస్సు షెల్టర్ ముందు భాగం మొత్తం కూడా పైనుండి వచ్చే మురుగు నీరు ప్రవహించడమే కాకుండా పిచ్చి మొక్కలతో దుర్ బేధ్యంగా మారడంతో ఉపయోగంలో లేకుండా పొయ్యిందని ప్రజలు వాపోతున్నారు. అలాగే అనునిత్యం వందలాది ప్రయాణికులతో రద్దిగా ఉంటే తాండ్రియాల ఎక్స్ రోడ్డు ఇటు వేములవాడ రూట్ నుండి వచ్చే బస్సులతో అటు కోరుట్ల నుండి వచ్చే బస్సులతో కిక్కిరిసే ప్రయాణికులతో ఉండడంతో అలాగే వేసవి కాలం సమిపిస్తుందాడంతో ప్రయాణికులకు తగిన విదంగా సేద తిరడానికి, కూర్చోడానికి బస్సు షెల్టర్ అందుబాటులో లేకపోవడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు.కాబట్టి అధికారులు ఇప్పటికైనా స్పందించాలని వారు కోరుకుంటున్నారు.



## ఘనంగా నవదుర్గ మహిమ పూజ మహోత్స వం

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ ఫిబ్రవరి 18... గొల్లముత్యాలు బావి వద్ద చింతల పరుషరామ్ యాదవ్, చింతల నాగరాజ్ యాదవ్, చింతల హరిణి ఆద్వర్యంలో ఆదివారం ఘనంగా నవదుర్గ మహిమ పూజ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా యాదవులు పెద్ద ఎత్తున అమ్మవార్లకు బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. నవశక్తి మహామాతలైన శ్రీ మహాకాళి, కనకదుర్గ, ముత్యాలమ్మ, బంగారు మైసమ్మ, రక్తమైసమ్మ, కట్టమైసమ్మ, నల్లపోచమ్మ, గండిమైసమ్మ, ఈదమ్మ అమ్మవార్లకు బోనాలను సమర్పించారు. కనక దుర్గ మాత అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని శ్రీ నవదుర్గ మహిమా పూజా మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహిస్తున్నామని చింతల పరుశురాం యాదవ్ పేర్కోన్నారు.




## జాతరకు ముందే 50 లక్షల మంది భక్తులు.. ముందస్తు మొక్కలతో మేడారం కిటకిట

### జాతరను విజయవంతం చేసే దిశగా పోలీస్ శాఖ పూర్తి సన్నద్ధం

### జిల్లా ఎస్ పి డా. శబరిష్ ఐ పి ఎస్

మేడారం ఫిబ్రవరి 18 వార్త మిర్రర్ గిరిజన కుంభమేళా మేడారం..ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారం అభయారణ్యంలో ప్రతీ 2 సంవత్సరాలకు ఒకసారి వనదేవతల జాతర ఘనంగా జరుగుతుంది. ఫిబ్రవరి 21వ తేదీ నుంచి 24 వరకు నాలుగు రోజులపాటు మేడారం గ్రామం మహానగరంగా గిరిజన కుంభమేళాను తలపించనుంది. నాలుగు రోజుల పాటు జరిగే వన దేవతల జాతరకు దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు తెలుగు రాష్ట్రాల్లో మహారాష్ట్ర చత్తీస్ గడ్ జార?ండ్ నుంచి గిరిజనులు భారీ సంఖ్యలో తరలివచ్చి వనదేవతలకు భక్తిశ్రద్ధలతో మొక్కులుచెల్లించుకుంటారు.అయితే జాతర కు ముందుగానే సుమారు 50 లక్షల మంది భక్తులు తరలిరావడంతో మేడారం జాతర ప్రాంతాలు జనసంద్రంగా మారాయి కాగా పోలీస్ శాఖ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా పక్కడ్ బంది చర్యలు చేపట్టింది. రోజురోజుకు భక్తులు పెరుగుతున్న నేపథ్యంలో ఇక్కడ ట్రాఫిక్ జామ్ కాకుండా తగు విధంగా బందోబస్త్ ను కేటాయించి పోలీస్ అధికారులు సిబ్బందిచే నిరంతర గస్తీ నిర్వహిస్తున్నారు.సుమారుగా రెండు కోట్ల జనాభా వచ్చే అవకాశం ఉండడంతో పూర్తిగా సన్నద్ధమైన పోలీస్ శాఖ ఈ రోజు భారీ మొత్తంలో మేడారం కు చేరుకున్నాయి. జాతరను విజయవంతం చేసే దిశగా కసరత్తులు ప్రారంభించిన పోలీస్ శాఖ జిల్లా యంత్రాంగంతో మమేకమై పనిచేస్తుంది. ఇప్పటికే అన్ని చెక్ పోస్ట్ ల వద్ద పోలీస్ ల ను కేటాయించారు.



## ప్రభుత్వ విప్పు చేతుల మీదుగా చెక్కుల పంపిణీ కార్యక్రమం

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 18 : మేడిపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆదివారం రోజున అర్హులైన 84మంది లబ్ధిధారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యుడు ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణీ చేశాడు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల తాసిల్దార్ వసంత, మేడిపల్లి మండల ఎంపీపీ దొనక్కంటి ఉమాదేవి - రాజా రత్నాకర్ రావు, మేడిపల్లి, భీమారం మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు తెలుగు రమేష్ రెడ్డి, సింగ్ రెడ్డి నరేష్ రెడ్డి ,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పాత్రికేయులపై దుర్భాషలాడిన మాజీ ఎంబిసి చైర్మన్ తాడూరి శ్రీనివాస్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

### ఓయూ ఏసిపి కి వినతి పత్రం అందజేసిన

### ఓయూ, నాచారం ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 18.. జర్నలిస్టుల గురించి చులకన చేసి మాట్లాడిన మాజీ ఎం.బి.సి. చైర్మన్ తాడూరి శ్రీనివాస్ పై తన స్థాయిని మరిచి జర్నలిస్టుల గురించి చులకన చేసి మాట్లాడడాన్ని, ఓయూ- నాచారం ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్, టీయూడబ్ల్యూజే -143 తీవ్రంగా తప్పు పట్టారు.ఇది ఎంత మాత్రం మంచి పద్ధతి కాదని సూచించారు. పత్రికలు, ఛానళ్లు స్థాపించిన వాళ్లకు కులం ఉండవచ్చేమో కానీ కలాలకు కులం ఉండదని గుర్తు పెట్టుకోవాలని స్పష్టం చేశారు.తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు కీలకమైన పాత్ర పోషించారని, ఆ విషయం మరిచి పోతే ఎలా అని ప్రశ్నించారు. అధికారం పోయింది కదా అని అహంకార పూరితంగా మాట్లాడటం దారుణమన్నారు.బీఆర్ఎస్ నాయకుల ఆగడాలను, అవినీతి అక్రమాలను బయట పెడితే జర్నలిస్టులను అవ హేళనహేళన చేయడం ఎలా అని నిలదీశారు. చేసిన కామెంట్స్ ను ఖండిస్తున్నామని ఓయూ- నాచారం ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్, టీయూడబ్ల్యూజే -143 స్పష్టం చేశారు. తక్షణమే మాజీ ఎం.బి.సి. చైర్మన్ తాడూరి శ్రీనివాస్ జర్నలిస్టులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



## మూడేళ్లుగా ఒకే దగ్గర పనిచేస్తున్న ప్రభుత్వ ప్రాసిక్యూటర్లు లైసెన్సు ఆఫీసర్లను బదిలీ చేయాలి

### లాయర్స్ ఫోరంపర్ సోషల్ జస్టిస్

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్రా స్వామి డిమాండ్

ఎల్బీనగర్ ,18 ఫిబ్రవరిగత మూడు సంవత్సరాలుగా ఒకే ప్లేసులో పని చేస్తున్న పీపీలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ మరియు లైసెన్ ఆఫీసర్లను వీలైనంత త్వరగా స్థాన చలనం చేయాలని లాయర్స్ పోరంపర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్రి స్వామి కురుమ డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలోని జ్యుడిషయారి వ్యవస్థలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి మూడు ఏళ్లకు ఒక్కసారి పబ్లిక్ ప్రాసిక్యూటర్ పిపిలు మరియు ఏపీపీలు జిపిలు క్యాడర్ లో నియమితులు అయినా వారు వివిధ జిల్లాలకు బదిలీ చేస్తూ ఉండాలి వెల్లడించారు. కానీ తెలంగాణ జ్యుడిసరి వ్యవస్థలో హైదరాబాదులో పని చేస్తున్న వారు గత పది సంవత్సరాలుగా ఒకే ప్రాంతంలో పనిచేస్తూ ఒకే ప్లేస్ లో ఉంటూ మిగతా వారిని వివిధ జిల్లాలకు ట్రాన్స్ఫర్ చేస్తూ ఆ పీపీలకు మానసిక ఒత్తిడిని ఆర్థిక భారాన్ని కలిగే విధంగా పనిచేస్తున్నారని స్వామి చెప్పారు. కాబట్టి నూతనంగా ఏర్పడిన ప్రభుత్వము వెంటనే ఇలాంటి వారిపై చర్యలు తీసుకొని మూడు సంవత్సరాల కన్నా ఎక్కువ కాలం హైదరాబాదులో పని చేస్తున్న పిపీ లను ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి బదిలీ చేయాలని ,రొటేషన్ విధానంలో ప్రభుత్వ నిబంధనలు పాటించి అందరూ పిపీలకు న్యాయం జరిగే విధంగా కృషి లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర కమిటీ తరపున డిమాండ్ చేస్తున్నామని లాయర్స్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్రి స్వామి ప్రముఖ హైకోర్టు న్యాయవాది తెలిపారు.

## మూర్ఛ, పక్షవాతం రోగులకు ఉచిత మందుల పంపిణి



మిర్యాలగూడ,ఫిబ్రవరి 18:-( వార్త మిర్రర్)జనవిజ్ఞాన వేదిక మిర్యాలగూడ ఆధ్వర్యంలో ఫిట్స్, పక్షవాతం, బిపి షుగర్ వ్యాధులకు ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ గోపాలం శివన్నారాయణ ఎండీడిఎం, కోమలిల ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం స్థానిక నవజ్యోతి పాఠశాలలు నిర్వహించారు. శిబిరంలో 280 మంది రోగులు వైద్య సేవలు పొందారు. శిబిరంలో పేద రోగులకు డాక్టర్ రాజు, డాక్టర్ చక్రవర్తిచే ఉచితంగా మందులు అందజేశారు. తదుపరి శిబిరం జూన్ 16న నిర్వహిస్తామని వేదిక ప్రతినిధులు రమణారెడ్డి అమరయ్యలు తెలిపారు. శిబిరాన్ని మిర్యాలగూడ పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలన్నారు. శిబిరంలో వాలంటీర్లు బివి రంగారెడ్డి, అక్కయ్య బాబు, నక్క శ్రీనివాస్, శోభ, వేదశ్రీ, వెంకటేశ్వర్లు, కృష్ణా రావు, వెంకటరమణారెడ్డిలు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న మేము సైతం స్వచ్ఛంద సంస్థ

మందమర్రి ఫిబ్రవరి:18 వార్త మిర్రర్ ప్రతినిధి మండలంలోని మేడారం గ్రామంలో కాన్సర్ వ్యాధితో బాధపడుతున్న చిప్పకుర్తి రాజనర్సు చికిత్స కోసం మేముసైతం స్వచ్ఛంద సేవా సంస్థ సంస్థ దాతల సహకారంతో విరాళాలు సేకరించిన విరాళాలు 10,000/- రూ. నయార గ్రూప్ ఎండి సాహు,ప్రముఖ వ్యాపారి కొంపల్లి రమేష్ ల చేతుల మీదుగా బాడితునికి ఆదివారం అందచేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు బూ బత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఆపదలో ఉన్న నిరుపేదలకు అండగా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. సేవా కార్యక్రమాలకు దాతల సహకారం మరువలేనిదని వారి సహకారంతో రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి నిరుపేదలకు అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేము సైతం సంస్థ కమిటీ సభ్యులు ఎర్ర రాజు,బోరిగం వెంకటేష్,జైన శ్రీదర్,పాత బస్టాండ్ వ్యాపార సంఘం అధ్యక్షుడు వడ్లకొండ కనకయ్య,కామిని మార్కండేయ,సామల సత్యనారాయణ లు పాల్గొన్నారు.



## మండల కాంగ్రెస్ బీసీ అధ్యక్షుడి గృహప్రవేశానికి హాజరైన జ్యోతి బీమ్ భరత్

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 18: (వార్త మిర్రర్ న్యూస్): శంకర్‌పల్లి మండల పరిధి ఎల్వెర్తి అనుబంధ గ్రామమైన కొజ్జా గూడెంలో ఆదివారం మండల బీసీ సెల్ అధ్యక్షుడు శివ యాదవ్ గృహప్రవేశానికి రంగారెడ్డి జిల్లా మహిళ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జ్యోతి భీమ్ భరత్ హాజరయ్యారు. అనంతరం జ్యోతి సత్యనారాయణ వ్రతం పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శివ యాదవ్... జ్యోతి బీమ్ భరత్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు జనార్దన్ రెడ్డి, ఎజాస్, ప్రశాంత్, కృష్ణారెడ్డి, శశి, హరి, శంకర్, శివ, బబ్లు, రాకేష్, లింగం, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందనరేనే ఆసుపత్రి వైద్యులచే శిబిరం

వార్త మిర్రర్ :. జగిత్యాల జిల్లాప్రతినిధి:, ఫిబ్రవరి 18: జగిత్యాల పట్టణంలో వాణి నగర్ పద్మశాలి సేవా సమితి అద్వరంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా ఇందులో కరీంనగర్ రేనే ఆసుపత్రి వైద్యులు హాజరుకాగా ప్రజలు భారీగా తరలివచ్చారు పలువురు వైద్యులు వివిధ రుగ్మతల బాధితులను పరీక్షించి మందులను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ఆ సేవా సమితి అద్యక్షులు కొక్కుల ప్రభాకర్ వైద్యులకు హాజరైన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు సేవచేయడమే లక్ష్యంగా వాణి నగర్ పద్మశాలి సేవాసమితిని ఏర్పాటు చేయడం జరిగిందని సభ్యుల సంపూర్తి సహకారంతో తొలిగా నిర్వయించిన ఉచిత వైద్య శిబిరం సక్సెస్ అయ్యిందన్నారు భవిష్యత్ లో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపడుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వాసం రఘు కుమార్ కోశాధికారి జుంజురు శ్రీహరి ఉపాధ్యక్షులు నరేందర్ అసం శ్రీనివాస్, సహాయ కార్యదర్శి కటకం రవీందర్ డైరెక్టర్లు శ్రీనివాస్ ఊరేడి భాస్కర్ సురేష్ రాజేందర్ జేందర్ న్న రఘు రవి చెన్న చంద్రయ్య రవీందర్ ఎనగందుల నగేష్ మహిళా డైరెక్టర్లు జయశ్రీ, సుధ లత సూర్యకళ అనురాధ సేవా సమితి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు



## కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ జిల్లా జాయింట్ సెక్రెటరీగా తాలూకా మల్లేష్

వార్త మిర్రర్ కథలాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 18జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలానికి చెందిన తాలూకా మల్లేష్ ను కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ (పౌర మరియు మానవ హక్కుల సంస్థ యన్ జి ఓ)జగిత్యాల జిల్లా జాయింట్ సెక్రటరీగా నియమిస్తూ రాష్ట్ర కార్యదర్శి భూక్యాచరణ్ కాంత్ నియామక పత్రం అందజేశారు. నూతనంగా నియమితులైన మల్లేష్ మాట్లాడుతూ ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర కార్యదర్శి గారికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఆర్టిఐ ఆర్ట్ 2005 అనే చట్టం సామాన్యుని చేతిలో వజ్రాయుధమని తెలిపారు. ప్రభుత్వాలు ఖర్చు చేసిన ప్రతి రూపాయిని తెలుసుకోవడం ప్రజల బాధ్యతగా భావించాలన్నారు. అవినీతి అంతం సి సి ఆర్ పంతమని మల్లేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చరణ్ కాంత్, జిల్లా సెక్రటరీ గంగరాజాం, జహంగీర్, జక్కుల మల్లేష్ పాల్గొన్నారు.

## మహేశ్వరం జోన్ నూతన ACP గా ఉమామహేశ్వరరావు బాధ్యతలు



మహేశ్వరం వార్త మిర్రర్ ప్రతినిధి ఫిబ్రవరి 18 : మహేశ్వరం జోన్ నూతన ఏసీపీగా ఉమామహేశ్వరరావు బాధ్యతలు చేపట్టారు సాధారణ బదిలీలో భాగంగా ఇదివరకు ఇక్కడ పని చేసిన శ్రీనివాస్ ను నాగర్ కర్నూల్ జిల్లాకు ట్రాన్స్ఫర్ చేశారు ఆయన స్థానంలో ఉమామహేశ్వరరావు నియమిస్తూ ఉతర్వులు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థ మెరుగు కోసం కృషి చేస్తానని శాంతి భద్రతల విషయంలో రాజీ పడనని సాంకేతికతను ఉపయోగిస్తూ క్రైమ్ రేట్ ను తగ్గిస్తామని ఆయన వెల్లడించారు. మహేశ్వరం లిమిట్స్ సిఐలు,ఎస్ఐలు సిబ్బంది స్థానిక నాయకులు,ప్రజా ప్రతినిధులు విలేకరులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు



## శ్రీశైల సగర గౌరీ శంకర అన్నదాన సత్రంలో 6000 భోజన ప్లేట్లను విరాళంగా ఇచ్చిన తెలంగాణ సగర యువజన సంఘం అధ్యక్షులు మార్గ సురేష్ సగర దంపతులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిశ్రీశైల సగర (ఉప్పర ) గౌరీ శంకర అన్నదానం సత్రంలో రాబోయే శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని సత్రంలో జరిగే అన్నదాన కార్యక్రమానికి 6000/ భోజన ప్లేట్లను విరాళంగా అందజేసిన తెలంగాణ సగర యువజన సంఘం అధ్యక్షులు మార్క సురేష్ సగర దంపతులు



## వివిధ వివాహ కార్యక్రమాలకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 18 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ఆదివారం రోజు వివిధ వివాహ కార్యక్రమాలకు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు.



## సీనియర్ జర్నలిస్ట్ ఎలిమినేటి ఇంద్రారెడ్డి కూతురి వివాహానికి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించిన జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 18 : పెద్ద అంబర్పేట్ నిధి కన్వెన్షన్స్ లో సీనియర్ జర్నలిస్ట్ ముద్ర దినపత్రిక యాజమాని ఎలిమినేటి ఇంద్ర రెడ్డి కూతురి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , భువనగిరి మాజీ శాసనసభ సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి , ఆత్మకూరు(ఎం) జడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా , జడల అమరేందర్ గౌడ్ , భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి , కొలుపుల అమరేందర్,సీనియర్ జర్నలిస్ట్ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు నోముల నర్సిరెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.



## మేడారం జాతర బస్సులను ప్రారంబించిన వివేక్

మందమర్రి ఫిబ్రవరి 18: వార్త మిర్రర్ ప్రతినిధిఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర,తెలంగాణ కుంభమేళా అయిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు టీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలో నడుపుతున్న జాతర స్పెషల్ బస్సులను ఆదివారం చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చెన్నూర్ పట్టణం లోని ఆర్టీసి బస్టాండ్ ఆవరణ లో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని అన్నారు. మేడారం జాతర భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసిందని అన్నారు. జాతర కు వెళ్ళే భక్తుల సౌకర్యార్థంటీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలో 85 స్పెషల్ బస్సులను నడుస్తున్నాయని ప్రజలు ఆర్టీసి బస్సుల్లో సురక్షితంగా ప్రయాణించి అమ్మవార్లను దర్శించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి, పోలీస్ అధికారులు,నాయకులు పాల్గొన్నారు.



## తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శిగా బాషబోయిన నవీన్ యాదవ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 18:

తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శిగా బాషాబోయిన నవీన్ యాదవ్ యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ అధ్యక్షునిగా భాష బోయిన ప్రదీప్ యాదవ్ ఎన్నిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ వాక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ మరియు తెలంగాణ రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి పోల్కంపల్లి సాయికుమార్ యాదవ్ పాల్గొనడం జరిగింది.




## ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 18 :

ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసి బడుగు బలహీన వర్గాలకు నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలదే నని అన్నారు. ఆదివారం రోజు ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని ఎమ్మెన్నార్ గార్డెన్స్ రచ్చ దయానందం ప్రాంగణంలో జరిగిన యాదాద్రి భువనగిరి జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యావ్యవస్థలో అంతరాలను పెంచి పోషించేలా వివిధ రకాల పాఠశాలలను ఏర్పాటు చేస్తూ ప్రైవేట్ విద్యా రంగానికి ఊతం ఇచ్చేలా వ్యవహరిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ బడి లేకుంటే సామాజిక అంతరాలు పెరిగి సమాజ విచ్ఛిన్నానికి దారితీస్తాయని అన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులకు ఆటంకంగా ఉన్న కోర్టు కేసులను త్వరగా పరిష్కరించి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేసేందుకు అంగన్వాడీలను పాఠశాల అనుసంధానం చేసి ప్రీ ప్రైమరీ తరగతులను ప్రవేశపెట్టాలని కోరారు. టీఎస్ యుటిఎఫ్ మొదటినుండి ఉపాధ్యాయ సమస్యల పట్ల నిక్కచ్చిగా పోరాడుతుందని నేడు ఉపాధ్యాయులు పొందుతున్న అనేక సౌకర్యాలు టీఎస్ యుటిఎఫ్ పోరాటాల ఫలితమేనని గుర్తు చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన నాటి నుండి గత పది సంవత్సరాలుగా విద్యారంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం విద్యారంగ పటిష్టతకు కృషి చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నూతన విద్యా విధానం 20-20 శాస్త్రీయ విద్యను దూరం చేసి అశాస్త్రీయతను పెంపొందించేలా ఉన్నదని వెంటనే నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముందుగా టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు వారాల యాదగిరి ఎస్ టి ఎఫ్ ఐ జెండా ఆవిష్కరించగా మరొక సీనియర్ నాయకులు దడిపెల్లి వెంకన్న టీఎస్ యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్సీ నర్సిరెడ్డి దివంగత నాయకులు పూర్వ రాష్ట్ర అధ్యక్షులు నాగటి నారాయణ ,ఎం ఏ కే దత్ ,రచ్చ దయానందం చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మిరియాల దామోదర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు జి.నాగమణి రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం రాజశేఖర్ రెడ్డి ముక్కెర్ల యాదయ్య రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జె.యాకయ్య నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్ కుమార్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఏ వెంకటాచారి జిల్లా కోశాధికారి ఇటికాల మల్లేశం ముక్కెర్ల లక్ష్మి సంగు వనిత కార్యదర్శులు దొడ్డి స్వామి కె రాజగోపాల్ బి ముత్యాలు సుధర్మారెడ్డి కె శ్రీనివాస్ పి వెంకట్ రెడ్డి కంచి రవికుమార్ కే మమత సాంస్కృతిక కమిటీ కన్వీనర్ కట్ట రమేష్ సోషల్ మీడియా కన్వీనర్ ఎస్ అనిల్ కుమార్ ఆత్మకూరు(ఎం) మోత్కూరు గుండాల మండలాల బాధ్యులు దర్శనం వెంకన్న ఏ సత్తయ్య గుండు జగన్ తదితరులు పాల్గొన్నారు.



## బిసి లకు రిజర్వేషన్లు కల్పించాలి

మందమర్రి, ఫిబ్రవరి 18 : వార్త మిర్రర్ ప్రతినిధి ఎన్నో ఏండ్లగా బిసి ల న్యాయమైన డిమాండ్ ను అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసిన బిసి కుల గణన బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించి, చట్టసభల్లో బిసి లకు రిజర్వేషన్లు కల్పించాలని, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఉదారి చంద్రమోహన్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కొండిల్ల శ్రీనివాస్ కోరారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పట్టణ కమిటీ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొంటూ, ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిసి ల కుల గణన బిల్లుపై తీర్మానం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో బిల్లును ఆమోదింపజేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం పట్టణ యూత్ అధ్యక్షుడు ముదారపు శేఖర్, ముఖ్య సలహాదారులు బేర వేణుగోపాల్, కోశాధికారి ఒద్దెం సాగర్, కార్యదర్శులు దేవరపల్లి ప్రభాకర్, మహారాజ్ సంపత్, కట్టుకోజుల వేణు, మీడియా ఇంచార్జ్ ఎండి హుస్సేన్, నాయకులు బొల్లిశెట్టి రాజన్న, కడారి శ్రీధర్,ఉదారి శ్రీకాంత్, ఎదులపురం రాజు,గట్ల సారంగపాణి,రెడ్డి,ముష్కే రాకేష్, ఐలయ్య, దయ్యాల సదయ్య,పోచంపల్లి సత్యం, ముత్తునూరి కనకయ్య,శ్రావణ్ కుమార్,కొత్తగట్టు ఈశ్వర్, ముష్కే అఖిల్ లు పాల్గొన్నారు.



### ఆయోధ్య బాల రాముల దర్శనానికి బయలుదేరిన బిజెపి నేతలు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 18 యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల బిజెపి పార్టీ నాయకులు ఆయోధ్యలోని నూతనంగా నిర్మించిన బాల రాముల ఆలయాన్ని సందర్శనకు ఆదివారం రోజు బయలుదేరి వెళ్లారు. బయలుదేరి వెళ్ళిన వారు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసాని వెంకటేశ్వర్లు ,ఆత్మకూరు(ఎం)మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి, మండల బిజెపి నాయకులు సూదగాని శ్రీహరి గౌడ్, నాతి బిక్షపతి గౌడ్,తదితరులు బయలుదేరి వెళ్లారు.

## తల్లిదండ్రులు వదిలిపెట్టిన అత్యంత విలువైన బహుమతులు మన అన్నదమ్ములు అక్కాచెల్లెళ్లు

### "విశ్రాంత ఉద్యోగి మన్నెం యాదిరెడ్డి తెలియజేసిన విలువైన బహుమతులు"



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 18 :మనం వృద్ధాప్యంలో ఉన్నప్పుడు మన తల్లిదండ్రులు వదిలిపెట్టిన అత్యంత విలువైన బహుమతులు అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లు మాత్రమే అని మనము గ్రహించ గలము...మనము బాల్యం లో ఉన్నప్పుడు, అన్నదమ్ములు అక్కాచెల్లెళ్లు మనతో సన్నిహితముగ ఆడుకున్న వారే.ప్రతిరోజూ, మనము ఒకరిని ఒకరు వెంబడిస్తూ %ఱ% సందడిగా ఉల్లాసంగా గడిపాము కలిసి మంచి బాల్యాన్ని గడిపాము.పెద్దయ్యాక, మనము మన స్వంత కుటుంబాలను కలిగిన తరువాత , మన స్వంత ప్రత్యేక జీవితాలను గడుపుతాము సాధారణంగా అరుదుగా కలుసుకుంటాము. మనందరినీ కనెక్ట్ చేసే ఏకైక లింక్ మన తల్లిదండ్రులు.మనం వృద్ధాప్యం సమీపించే సమయానికి అప్పటికే మన తల్లిదండ్రులు మనల్ని విడిచిపెట్టి వెళ్తారు మరియు మన చుట్టూ ఉన్న బంధువుల సంఖ్య తగ్గిపోతుంది, అప్పుడే మనకు క్రమంగా ఆప్యాయత విలువ తెలుస్తుంది.నేను ఇటీవల ఇంటర్నెట్‌లో ఒక వీడియోను చూశాను, అందులో 101 ఏళ్ల అన్నయ్య తన దూరపు 96 ఏళ్ల చెల్లెల్ని చూడటానికి వెళ్లాడు. కొంత సమయం గడిపిన తర్వాత ఇద్దరూ విడిపోవడానికి సిద్ధంగా ఉన్నప్పుడు, చెల్లెలు తన అన్న కారుని వెంబడించి, తన సోదరుడికి కొంత డబ్బు ఇచ్చి, తినడానికి ఏదైనా మంచిది కొనుక్కోమని కోరింది. ఆమె మాటలు చెప్పడం పూర్తికాకముందే ఇద్దరూ కన్నీళ్లు పెట్టుకున్నారు.ఇంత వృద్ధాప్యంలో కూడా అన్నదమ్ములు మరియు అక్కాచెల్లెళ్లు ఉండటం నిజంగా చాలా అదృష్టమే..అవును, ఈ లోకంలో మనకు రక్తసంబంధం ఉన్న వ్యక్తిని కలిగి ఉండటం ఎంత ముఖ్యమో మనం వృద్ధాప్యంలోకి వచ్చిన తర్వాత మాత్రమే మనకు తెలుస్తుంది.మీరు పెద్దవారైనప్పుడు %ఱ% మీ తల్లిదండ్రులు ఇద్దరూ వెళ్లిపోయినప్పుడు, మీ అన్నదమ్ములు అక్కాచెల్లెళ్లు ఈ ప్రపంచంలో మనకు అత్యంత సన్నిహితులవుతారు.స్నేహితులు దూరంగా వెళ్లిపోవచ్చు, పిల్లలు పెరిగి ఎగిరి పోవచ్చు కానీ మీ పక్కన మీ జీవితభాగస్వామి తప్ప, మీ జీవితపు చివరి అంకాన్ని పూర్తి చేయడానికి మీ అన్నదమ్ములు అక్కాచెల్లెళ్లు మాత్రమే వుంటారు.మనము వృద్ధాప్యంలో ఉన్నప్పుడు కూడా అన్నదమ్ములు అక్కాచెల్లెళ్లు ఒకచోట చేరడం చాలా ఆనందంగా వుంటుంది.వారితో కలిసిమెలిసి ఉండడం వల్ల ఎలాంటి ఇబ్బందులు వచ్చినా భయపడం. మనము వృద్ధాప్యానికి చేరుకున్న తరుణంలో దయచేసి మీ అన్నదమ్ములు అక్కాచెల్లెల్ల తో కరుణ మరియు దయతో ఉండండి.గతంలో ఏది జరిగినప్పటికీ ఏది ఏమైనఅయినప్పటికీ, అన్నదమ్ములు అక్కాచెల్లెలళ్లు మరింత సహనంతో మరియు ఒకరినొకరు క్షమించుకుంటూ ఉండాలి.అన్నదమ్ముల అక్కాచెల్లెళ్ల మధ్య విడదీయలేని ముడి లేదు. తొలగించలేని కవచం లేదు.ఎప్పుడూ పాత చేదు సంగతులజోలికి వెళ్లకూడదు లేదా పాత పగ ద్వేషం పెట్టుకోకూడదు. ఎక్కువగా పరస్పర ఆధారపడటం %ఱ% పరస్పర ప్రేమతో, సంబంధాలు మెరుగవుతాయి ఈ ప్రపంచంలో మన తల్లిదండ్రులు వదిలిపెట్టిన అత్యంత విలువైన బహుమతులు మన అన్నదమ్ములు అక్కాచెల్లెళ్లు.రేపటి తరానికి బతుకు, భద్రత లతోపాటు భారతీయత కూడా నేర్పండి అంటున్న విశ్రాంత ఉద్యోగి మన్నెం సంజీవరెడ్డి.




## విద్యార్థులకు పదవ తరగతి ప్రతిభ పరీక్షలు ఎంతో ఉపయోగకరం

### వేముల నాగరాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 18 భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకోజు భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ నేటి అధునాతన కాలంలో విద్యార్థులు వారి మేధోశక్తిని పోటీ ప్రపంచానికి అనుగుణంగా పెంపొందించుకోవాలని విజ్ఞానవంతులుగా మేధావులుగా తయారవాలన్నారు, విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు అనేక అభ్యుదయ పుస్తకాలు చదవాలన్నారు ఉద్యమాలతో పాటు విద్యార్థులకు ప్రతిభ పరీక్షలు నిర్వహించడం వారిలో ఉన్న సృజనాత్మకత వెలికితీసేందుకు ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ చాలా ఉపయోగపడుతుందన్నారు అదే విధంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజుమాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యారంగ సమస్యలపై పోరాడడం కాకుండా పరీక్షల పై అవగాహనపెంపొందించేందుకు వారిలో ఉన్న భయాన్ని తీసేసి ప్రతిభను వెలికి తీసేందుకు ఈ టాలెంట్ టెస్ట్ ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందన్నారు టాలెంట్ టెస్టులో సుమారు 200కు పైగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు త్వరలో మండల వ్యాప్తంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు ర్యాంకులు తీసి షీల్డ్ అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వేముల జ్యోతిబాస్ పాలేపాక విష్ణు,బోలుగుళ్ళ కావ్య బుగ్గ ఉదయ్ కిరణ్ వేములకొండ వంశీ ఎస్,కే ఫర్దిన్,మైసొల్ల నరేందర్,డి.నేహ, సాయి,విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రైతు బంధు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రణాళికా లోపమే

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిఉమ్మడి నల్లగొండ జిల్లా రైతాంగానికి గత ప్రభు త్వం 11 విడతలుగా రంగారెడ్డి జిల్లా ట్రెజరీ కార్యాలయం నుంచి మానిటరింగ్ చేస్తూ రైతుబంధు సొమ్మును జమ చేసేది అని అన్నారు ఎన్నికలకు ముందు అప్పటి ప్రభుత్వం రైతుబంధు నిధులు సిద్ధంగా ఉన్నాయని, ఎన్నికల కమిషన్‌కు ఓకే చెబితే జమ చేస్తామని అప్పటి మంత్రి హారీశరావు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ వ్యాఖ్యలు చేయడంతో నిధుల విడుదల ను ఎన్నికల కమిషన్ నిలిపివేసింది. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అసలు రైతుబంధు కు సంబంధించిన నిధులు లేనే లేవని, ఖజానా ఖాళీ గా ఉందని ప్రకటించడం విడ్డూరం అని అన్నారు ర్యాకల శ్రీనివాస్ ఖజానా ఖాళీ అవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు నిధులు జమ చేస్తుందా? లేదా? లేక ప్రభుత్వ ప్రణాళికా లోపమే అని అన్నారు. కౌలు రైతులకు కూడా పెట్టుబడి సాయం ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కౌలు రైతుల హామీ దేవుడుఎరుగు. ఇప్పటి వరకు రైతుబంధుపై ప్రభుత్వం సమీక్ష నిర్వహించలేదు. అసలు ఎన్ని ఎకరాలకు రైతుబంధు ఇస్తారనే దానిపై స్పష్టత లేదు. అని అన్నారు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్



## భారతదేశాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర కీలకం

### ఇంపాక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నూనె సుదర్శన్

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 18 భారతదేశ అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర చాలా ఉందని,వారిని ఉన్నత శిఖరాలకు చేర్చడమే ఇంపాక్ట్ లక్ష్యమని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నూనె సుదర్శన్ అన్నారు.ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఉచిత శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువతను సన్మార్గంలో నడిపించి వారిని ఉన్నత శిఖరాలకు చేరే విధంగా ప్రభావితం చేయాలంటే మోటివేషనల్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.ఇంపాక్ట్ సంస్థ ఆధ్వర్యంలో నెల రోజులు ఆన్లైన్లో శిక్షణ తరగతులు నిర్వహించారు.ఇంటికో స్పీకర్ ఊరికి ట్రైనర్ అనే నినాదం ఇంపాక్ట్ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశమని కూడా వారన్నారు.అనంతరం పట్టణంలోని ఒక ప్రైవేట్ హోటల్లో ఆదివారం శిక్షణ తరగతులు నిర్వహించారు.అనంతరం ప్రముఖ డాక్టర్ సుచరిత పాల్గొని శిక్షణ పొందిన మోటివేషనల్ స్పీకర్లకు సర్టిఫికెట్లు అందజేశారు.

## ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు స్పెషల్ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు... పి.నగేష్ చారి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 18.. రాష్ట్ర ప్రభుత్వం ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కోసం స్పెషల్ కార్పొరేషన్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం కృతజ్ఞత లని పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు నగే చారి పేర్కొన్నారు.




## విద్యార్థులు తమ జీవితంలో క్రమశిక్షణ అంకితభావంతో రాణిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అందుకుంటారు

### దాసి శంకర్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ నాయకులు నాలం అయ్యప్ప వి ఆర్ కళాశాల ప్రిన్సిపాల్

ఆలేరు వార్త మిర్రర్ ఫిబ్రవరి 18: ఆలేరు పట్టణంలో ఆదివారం రోజున 'విఆర్ జూనియర్ కళాశాలలో' ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ నాయకులు దాసి శంకర్, వి ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ నాలం అయ్యప్ప మాట్లాడుతూ విద్యార్థులు అంకితభావం క్రమశిక్షణతో చదివితే మంచి ఫలితాలను పొంది భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అందుకుంటారని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు తమ పాఠ్యాంశాలను బట్టి పట్టకుండా శాస్త్రీయ పద్ధతులు అలవర్చుకోవాలని చదువుకోవడం అంటే కష్టపడడం కాదు, ఇష్టంగా చదువుకోవాలి అని అన్నారు. పరీక్షలు సమీపిస్తున్న నేటి పరిస్థితులలో విద్యార్థులు గందరగోళానికి లోను కాకుండా సృజనాత్మకతను అలవర్చుకోవాలని వారన్నారు. విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో ఇలాంటి టాలెంట్ టెస్టులు ఎంతో దోహద పడతాయని, ఈ టాలెంట్ టెస్ట్ ను పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరు అవడం మంచి పరిణామం అని అన్నారు. జిల్లా స్థాయిలో ఇలాంటి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నందుకు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘానికి వారు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇగ్బాల్, ఎస్.ఎఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసుల నరేష్, మండల అధ్యక్ష కార్యదర్శులు కందుల నాగరాజు, కంతి విక్రమ్ సభ్యులు కాముని ప్రణయ్, సంగి కృష్ణ, ప్రదీప్ కుమార్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అతిథిపాత్రల నాయకులను నమ్మకండి

### బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యాదర్శి జక్కలి రాజు యాదవ్



సంస్థాన్ నారాయణపూర్. వార్త మిర్రర్: ఫిబ్రవరి 18బిజెపి పార్టీ ఇకనైనా అతిథి పాత్రల నాయకులను నమ్ముకునే కంటే పార్టీని నమ్ముకున్న నాయకులకు ఎమ్మెల్యే, ఎంపీ అవకాశాలు ఇవ్వాలని యాదాద్రి భువనగిరి జిల్లా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ అన్నారు..మునుగోడు నియోజకవర్గంలో పార్టీని నమ్ముకున్న నాయకులని కార్యకర్తలను అవమాన పరిచే బదులు బిజెపి జెండా గ్రామ గ్రామాలకు ఎగురవేసి పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకులను పక్కనపెట్టి ఇతర పార్టీల నుండి వస్తున్న నాయకులకు టికెట్ ఇచ్చి మాలాంటి కార్యకర్తలను అవమానపరచడం సరైనది కాదన్నారు.. సిద్ధాంతాలు ఉన్న పార్టీ బిజెపి పార్టీ అన్నారు ఇలాంటి సిద్ధాంతాలను తుంగలో తొక్కడానికి ఇతర పార్టీల నుండి వచ్చి అవమాన పరుస్తున్నారని మండిపడ్డారు.. అధిష్టానం ఇలాంటివి జరగకుండా కార్యకర్తలను గుర్తించాలని కోరారు.. ఇకనైనా రాబోయే ఎలక్షన్లలో సీనియర్ నాయకులను దింపి భువనగిరి లో బిజెపి జెండా ఎగరవేయాలని కోరారు.



## గుగ్గిళ్ల నుండి తంగాళ్లపల్లి ఈ రోడ్డుకు మోక్షము ఎప్పుడో రోడ్డు వల్ల ఇబ్బందులు

### పడుతున్న వాహన దారులు,ప్రయాణికులు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని గుగ్గిళ్ల గ్రామము నుండి కోహెడ మండలంలోని తంగాళ్లపల్లి గ్రామముల మధ్య రోడ్డు పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది.దాదాపు 10 సంవత్సరాల క్రితం వేసిన రోడ్డు అప్పటి నుండి ఇప్పటివరకు ఈ రోడ్డు పరిస్థితి గురించి పట్టించుకున్న నాథుడే లేదు.రోడ్డు మొత్తం గుంతలు పడి ఈ దారిలో ప్రయాణం అంటేనే నరకాన్ని తలపించేలా ఉందని వాహన దారులు,స్థానికులు వాపోతున్నారు.ఈ రోడ్డుపై 5 గ్రామాల ప్రజలు నిత్యం ప్రయనిస్తుంటారని,వారిలో చాలా మంది ప్రయాణికులు గుంతల కారణంగా ప్రమాదాలకు గురైన సందర్భాలు ఉన్నాయని వాహనాల యజమానులు అంటున్నారు.ఈ సమస్య రెండు నియోజకవర్గాలకు సంబంధించిన కాబట్టి మానకొండూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,హుస్నాబాద్ నియోజక వర్గ ఎమ్మెల్యే, మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ స్పందించాలని,స్థానిక ప్రజలు,చుట్టుపక్కల గ్రామాల ప్రజలు,వాహన దారులు కోరుతున్నారు.

## ఎమ్మెల్యేలు దృష్టి సాధించాలి



ఈ రోడ్డు దుస్థితి మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, హుస్నాబాద్ ఎమ్మెల్యే,మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ స్పంచించాలి. రోడ్డు నిర్మాణం పై దృష్టి సాధించి ప్రజల అవసరాలను, తీర్చాలని చుట్టూ 5 గ్రామాల ప్రజలు,ప్రయాణికుల ఇబ్బందులను దృష్టి సాధించి ప్రజల కష్టాలు తీర్చాలని గుగ్గిళ్ల గ్రామానికి చెందిన పంతంగి వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపూర్. వార్త మిర్రర్: ఫిబ్రవరి 18 నారాయణపూర్ మండలం మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన మునగాల సత్తిరెడ్డిబిమనమ్మ గార్ల కుమారుడు మహ్మదాబాద్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మునుగాల గోవర్ధన్ రెడ్డి వివాహానికి హాజరై నూతన దంపతులు మునగాల గోవర్ధన్ రెడ్డిబిసింధు రెడ్డిలను ఆశీర్వదించిన మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు ఈ యొక్క కార్యక్రమంలో నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏపూరి సతీష్,పుట్టపాక మాజీ సర్పంచ్ నోముల మాధవరెడ్డి, మహ్మదాబాద్ మాజీ సర్పంచ్, మల్లపెల్లి సునీత ప్రముఖ రెడ్డి, మునగాల రమణారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నల్లబోతు సురేష్, పిఏసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, రాచకొండ రమేష్ బాబు, పగిళ్ల శేఖర్, బద్దుల కృష్ణ మురళి, యాదగిరి, పానుగోతు బాలు నాయక్, కరెంటు భాస్కర్, బోయిని బలరాం, నాతి లక్ష్మణ్ ,ఉప్పల నాగరాజు, పల్లె ఆనంద్, శికిలమెట్ల సాయి, తదితరులు పాల్గొన్నారు



### నక్క పెద్దయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ ఫిబ్రవరి 18 వార్త మిర్రర్ :దేవరకొండ మండలం ముదిగొండ గ్రామానికి చెందిన నక్క పెద్దయ్య కుమారుడు నక్క రవితేజ (21) శనివారం నాడు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం వద్ద జరిగిన కారు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ముదిగొండ గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి నక్క రవితేజ పార్థివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారితో పాటు పీఏసీఎస్ చైర్మన్ జాలె నరసింహా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహా,మాజీ చైర్మన్ వెంకటయ్య గౌడ్, పీసీసీ మాజీ అధికార ప్రతినిధి ఏంఎ సిరాజ్ ఖాన్, ఎంపీపీ పార్వతి చందునాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మాజీ ఎంపీటీసీ మహా లక్ష్మయ్య, స్థానిక ఎంపీటీసీ జీవన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు దుబ్బ చరణ్, బచ్చనోని కోటి యాదవ్, తదితరులు ఉన్నారు.

# బహుజనుడు బాహుదూరపు బాటసారి



వార్తా మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 18బహుజనుడు బాహుదూరపు బాటసారి గమ్యం దగ్గరే ఐనా చేరుకోవడమే బహుదూరంబహుజనులమే కానీ జనుల మధ్యన బహుదూ రమేబాహుదూరపు చూపుకు బహుజన సమూహం ఒక పాలవెల్లి కానీవేలెత్తి చూపుతుంది వ్యత్యాసం నక్షత్రాల మధ్య బహుదూరం అన్ని మెరిసే తారలే కానీ కొన్ని సీతారలనే భేదం మే బహుదూరం. నడవలేక కాదు నడిచే శక్తిలేక కాదు. .నలుగురితో కలవలేకే నడక బహుదూరం.బయలు దేరిన మొదలు బతుకు పోరాటమేఅడుగడుగునా ఆటంకం అంతు లేని పోరాటంతన చేతిలో గొడుగును పక్కవాడికి పట్టిమండుటెండలో మాడుతున్నాని గోడునెళ్ల బోస్తాడు. ఐక్యత లేని పోరాటాలు ఎప్పటికి అందని ద్రాక్షయే. (కవి గాయకులు గోవిందుల జలపతి)



# ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

## శ్రీ మహాగణపతి, నవగ్రహ, కనకదుర్గ, ధ్వజ స్తంభ ప్రతిష్టా

### మహోత్సవం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

చందంపేట ఫిబ్రవరి 18 వార్త మిర్రర్ :::::దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఆదివారం చందంపేట మండలం గాగిళ్ళపురం గ్రామంలో శ్రీ మహాగణపతి, నవగ్రహ, కనకదుర్గ, ధ్వజ స్తంభ ప్రతిష్టా మహోత్సవం కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ......ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతు బందు అద్యక్షులు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, కెతవత్ శంకర్ నాయక్, మాధవరం జనార్దన్ రావు, రాఘవా చారి, మాజీ సర్పంచ్ గంగిడి కొండల్ రెడ్డి, వేముల రాజు, బొడ్డుపల్లీ కృష్ణ, రమావత్ తులిసిరం, వడత్య బాలు, బుయ్య మహేష్, బిజిలి సుధాకర్, తదిదరులు ఉన్నారు.



# విద్యార్థులలో సృజనాత్మక తను వెలికితీసేందుకె ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్

దేవరకొండ ఫిబ్రవరి 18 వార్త మిర్రర్ :విద్యార్థులలో సృజనాత్మక తను వెలికితీ సేందుకు, భయాన్ని తగ్గించేందుకు ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా సహా కార్యదర్శి బుడిగ వెంకటేష్ అన్నారు.ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పట్టణ, మండల స్థాయిలో పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ స్థానిక దేవరకొండ లో టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయకార్యదర్శి బుడిగ వెంకటేష్లి హాజరై మాట్లాడుతూ నేటి అధునాతన కాలంలో విద్యార్థులు వారి మేధోశక్తిని పోటీ ప్రపంచానికి అనుగుణంగా పెంపోందుంచుకోవాలని, విజ్ఞాన వంతులుగా, మేధావులుగా తయ్యారవలని ఆయన తెలిపారు. విద్యార్థులు పాఠ్యపుస్తకలతో పాటు,అనేక అభ్యుదయ పుస్తకాలు చదవాలని సమాజాన్ని అధ్యయనం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఉద్యమాలతో పాటు విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ లు పెట్టడంతో వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఎస్ఎఫ్ఐ దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం అని అన్నారు. విద్యార్థుల హక్కుల కోసం,వారి సమస్యలపై పోరాడటమే కాకుండా టాలెంట్ టెస్ట్ నిర్వహించి వారిలోని భయాన్ని తీసేసి ప్రతిభను వెలికి తీసేందుకు ఈ టెస్ట్ ను నిర్వహిస్తున్నామని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షకు ధీటుగా టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని, విజయవంతం అవడానికి సహకరిస్తున్న ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలకు, విద్యార్థులకు,తల్లితండ్రులకు అందరికి ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతున్న ఆలీకి హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ ఆర్థిక సహాయం

దేవరకొండ ఫిబ్రవరి 18 వార్త మిర్రర్ :దేవరకొండ మండలం కొంపల్లి గ్రామానికి చెందిన సలీం గత నెల రోజుల క్రితం చింతపల్లి నుండి దేవరకొండ కు వస్తుండగా ఆర్టీసీ బస్సుఢీకొట్టడంతో తలకు బలమైన గాయం అవ్వడంతో కోమాలోకి వెళ్ళిపోయాడు. అతనికీ వైద్య ఖర్చుల నిమిత్తం దాదాపు 15 లక్షల రూపాయలు వరకు వారి కుటుంబ సభ్యులు ఖర్చు పెట్టారు. సలీం తల్లి గ్రామంలో వ్యవసాయం చేసుకుంటు జీవనం సాగిస్తు ఉంది.వారి తండ్రి కూడా బస్సు ఆక్సిడెంట్ లోనే చనిపోయాడు . తల్లితో హైదరాబాద్ లో ఏదయినా ఉద్యోగం చేసుకుంటా అని వెళ్లిన కొడుకు ఎప్పుడు ఆక్సిడెంట్ అయి తననే గుర్తుపట్టలేని స్థానంలో కొడుకుని చూసి ఆ తల్లి కన్నీరు పెడుతుంటే చాల బాధగా అనిపించింది. విషయం తెలుసుకున్న హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ వారు ఆదివారం నాడు హైదరాబాద్ లోని వెల్నాక్స్ రీహాబిలిటేషన్ సెంటర్ కి వెళ్లి 15,000/- రూపాయలు అందించడం జరిగింది. హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ సభ్యులు అన్వేష్ రెడ్డి , ఏలే రిషి పాల్గొన్నారు..

# అంగరంగ వైభవంగా 15వ వార్షికోత్సవం నిర్వహించిన ట్రీనిటి యజమాన్యం






వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 18 చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వి.వి.ఆర్ ఫంక్షన్ హాల్ బ్యాక్ సైడ్ లో ట్రీనిటి పాఠశాల 15వ వార్షికోత్సవమును అంగ రంగ వైభవంగా ఘనంగా నిర్వహించడం జరిగింది. త్రినిటి క్రీడా ప్రాంగణము నిర్వహించిన ఉత్సవంలో గత 15 సంవత్సరాల ప్రస్థానంలో ఎన్నో విజయాలను , సాధించిన విద్యార్థి, విద్యార్థుల, తల్లిదండ్రులకు కండ్లకు కట్టినట్టుగా ఎల్ఈడి టీవీ స్క్రీన్ లో చూపించడం జరిగింది. ప్రగతిలో విద్యాబోధనలో, బాగమైన పాఠ్య%శీ%శాలు, పాఠ్యంతర అంశాలను క్షుణ్ణంగా ఆవిష్కరించారు. పదవ తరగతిలో 10/10 సాధించిన విద్యార్థులకు రామానుజన్ అపటిట్యూడ్ టెస్ట్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన సేమ్స్ ఒలింపిడ్ నందు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, ఆటపాటల యందు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి విద్యార్థులకు, అలానే ప్రథమ, ద్వితీయ సాధించిన వారికి, పాఠశాలలో జరిగిన క్రీడోత్సవాలలో ఆర్టిఫికెల్ ఇంటెలెన్స్ ఆలా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానము డిటిఓ,గంట,రవీందర్ మున్సిపాలిటీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,ప్రకృతి వైద్యులు కే,రామచంద్ర రావు,గున్న రాజేందర్ రెడ్డి,చైర్మన్ అఫ్ గాంధీ గ్లోబల్ ట్రాస్మా ప్రధాన కార్యదర్శి చిఫ్ యానాల ప్రభాకర్ రెడ్డి, చేతుల మీదగా సంస్థ



చైర్మన్ కేవీబీ కృష్ణ రావు డైరెక్టర్ ప్రిన్సిపాల్ డాక్టర్.ఉజ్జిని మంజుల సమక్షంలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీటీఓ గంట రవీందర్ మాట్లాడుతూ మైనర్ పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లో మోటార్ వెహికల్స్ ఇచ్చిన తల్లిదండ్రులపై వెహికల్ ఓనర్ పై కఠిన శిక్ష తప్పదని ఈ విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించుకోవాలని అన్నారు.ట్రీనిటి హై స్కూల్ యాదాద్రి భువనగిరి జిల్లాలోని అగ్ర స్థానంలో నిలవాలని అన్నారు.మన ఇంట్లో వండిన వంట కాలే రుచికరమైనవి విద్యార్థి విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించడం జరిగింది. పిజ్జా, బర్గర్ తినొద్దని మిల్లెట్స్ తినవద్దని విద్యార్థులకు తినవద్దని అన్నారు. వ్యవసాయం చేస్తున్న రైతు కుటుంబాలను అభినందించారు. కే,రామచంద్ర రావు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో మల్కంబ్ సాధన చేసి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రదర్శనను చేయడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులను అభినందిస్తూ ఈ సాధన వల్ల,ఆసనాల వల్ల విద్యార్థుల శరీర ప్రతిత్యము ప్రదర్శించిన మానసిక దృఢత్వము చదువుపై ఏకాగ్రత నెలకొంటుందని విద్యార్థులందరూ ఇలాంటి సాధనాలు చేయాలని సూచించారు. ట్రినిటీ పాఠశాల యాజమాన్యం కొనియాడుతూ విద్యతో పాటు ఇలాంటి సాధనాలు నేర్పించడం గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, పోలోజు శ్రీధర్ బాబు, ఎండి బాబా షరీఫ్, కాసర్ల మంజుల, బోడిగే అరుణ, అయ్యప్ప గుడి మాజీ అధ్యక్షుడు బొబ్బిళ్ళ మురళిగౌడ్,బోడిగే బాలకృష్ణ,ఢిల్లీ మాధవరెడ్డి, బాతరాజు సత్యం, చింతల సాయిలు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,వివిధ గ్రామ మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు,విద్యార్థిని తల్లిదండ్రులు, పాల్గొన్నారు..



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 18 చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో 1999 - 2000 సంవత్సర బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం ఆందోలి మైసమ్మ ఆలయం దగ్గర నిర్వహించడం జరిగింది. ముందుగా పంతంగి స్కూల్ లో సరస్వతి విగ్రహనికి నివాళి అర్పించి అనంతరం విద్య నేర్పిన గురువులకు పూలతో ఆత్మీయ స్వాగతం చెప్పడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో గురువులకు సన్మానం చేయడం జరిగింది. విద్యార్థులకు కూడా సన్మానం చేసిన అనంతరం గురువులా ప్రసంగాలు పూర్వ విద్యార్థుల, విద్యార్థినిలా ప్రసంగాలు కూడా ఇచ్చారు. ఎంతో ఉత్సహంగా ఆనందంగా జరిగినా ఈ ఆత్మీయ సమ్మేళనంలో గురువులు ఆంజనేయులు, పాపయ్య, కోటిరెడ్డి, రమణారెడ్డి, సత్యనారాయణ, 90 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...



# మాల మహానాడు ఆధ్వర్యంలో భాగ్యరెడ్డి వర్మ వర్ధంతి వేడుకలు

దేవరకొండ ఫిబ్రవరి 18 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలో ఆదివారం స్థానిక అంబేద్కర్ గ్రంథాలయంలో దళిత ఉద్యమ తెలుపొద్దు భాగ్యరెడ్డి వర్మ వర్ధంతి సందర్భంగా దేవరకొండ నియోజకవర్గం మాల మహానాడు ఆధ్వర్యంలో భాగ్యరెడ్డివర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు తదనంతరం మాట్లాడుతూ భాగ్యరెడ్డి వర్మ విద్యకు అధిక ప్రాధాన్యతనిచ్చి హైదరాబాదు నగరంలో 26 పాఠశాలల ఏర్పాటుచేసి తన సొంత డబ్బులతో దళిత విద్యా వ్యాప్తి కోసం ఆయన లేని కృషి చేశారన్నారు రెడ్డి వర్మ చేస్తున్నటువంటి కృషిని గుర్తించిన ఆనాటి తమ్ముడు నిజం ప్రభుత్వం ఆ పాఠశాలలను ప్రభుత్వమే నడిపించే విధంగా అప్పుడున్న ఉర్దూ మీడియం కాకుండా పాఠశాలలను తెలుగు మీడియం లోనే బోధన కొనసాగించాలని డిమాండ్ చేసి సాధించాడు భాగ్యరెడ్డివర్మన్నారు అంతేకాకుండా దళిత స్త్రీలను పట్టిపీడిస్తున్న జోగిని ,దేవదాసి, మాతంగి ,లాంటి వ్యవస్థలను నిర్మూలించడమే లక్ష్యంగా మురళి నివారణ మండలి అనే వ్యవస్థను స్థాపించాడు ఆయన పోరాట ఫలితంగా జోగిని వ్యవస్థను హైదరాబాద్ రాజ్యంలో రద్దు చేశారు బతుకుతెరువు కోసం గ్రామాల నుంచి హైదరాబాద్కు వలస వచ్చి ఇళ్లల్లో పనిచేసే దళిత స్త్రీల సమస్యల పరిష్కారం కోసం డొమెస్టిక్ వర్కర్స్ యూనియన్ భాగ్యరెడ్డి వర్మ స్థాపించారన్నారు ఆయన పోరాటం వలన నిజాం రాజ్యంలో వెట్టిచాకిరి నిర్మూలన చట్టం వచ్చింది సమానత్వానికి చిహ్నమైన బౌద్ధాన్ని ఆయన ప్రబోధించారు ఆయన బడుగు బలహీన వర్గాల కోసం చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో నూనె విష్ణు మాల మహానాడు డివిజన్ అధ్యక్షులు ఏ కుల సురేష్ మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులు బోయిని చంద్రమౌళి, డివిజన్ ప్రధాన కార్యదర్శి మేడ సైదులు, విద్యార్థి రాజకీయ పార్టీ నల్లగొండ జిల్లా ఇన్చార్జి నూనె సురేష్ , మలమహానాడు పీఏపల్లి మండల అధ్యక్షులు రెడ్డి మల్ల రవి, చెన్నయ్య ,వర్మ ,భాస్కర్ సైదులు ,మల్లికార్జున్ రమేష్ దితరులు పాల్గొన్నారు...



# శ్రీ అన్నపూర్ణేశ్వరి ఆశ్రమం. నిత్య అన్నదాన ట్రస్ట్ చతుర్ధ వార్షికోత్సవంలో హాజరుకావాలని

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని ఆహ్వానిస్తున్న శ్రీ శంకరానంద స్వామి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసంస్థాన్ నారాయణపురం శ్రీ అన్నపూర్ణేశ్వరి ఆశ్రమంలో నిత్య అన్నదాన ట్రస్ట్ చతుర్ధ వార్షికోత్సవ కార్యక్రమంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డినీ ఆహ్వానిస్తున్న. శ్రీశ్రీశ్రీ శంకరానంద స్వామి ఈ కార్యక్రమంలో సంస్థాన్ నారాయణపురం ఎంపీపీ గుప్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి. కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి. కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏపూరి సతీష్ మమదాబాద్ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లబోతు సురేష్ శివ స్వాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# నూతన వధూవరులను ఆశీర్వదించిన కిష్టంపేట ఎంపీటీసీ జాన సారిక గంగాధర్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 18రాయికల్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మోరపు శంకరయ్య అమృత గార్ల కుమారుడు మోరపు రఘు రచన ల వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన కిష్టంపేట ఎంపీటీసీ జానా సారిక గంగాధర్. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తగల రమేష్, జానా స్వరూప గోపి, మాజీ ఉప సర్పంచ్ చింతలపల్లి రాజేశ్వర్ రెడ్డి, నాయకులు కచ్చ కాయల శేఖర్, చిలుక శ్రీనివాస్, షేక్ చాంద్ పాషా, అడెపు హరికృష్ణ, ముల్క వెంకటేష్, తిరుమల శంకర్ బొంతల ఆదిరెడ్డి, ఆకుల అంజయ్య చల్ల శేఖర్ తోట సాగర్, కిషోర్, ముద్దం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# నాగిళ్ల మీనయ్య కుటుంబానికి 100 కేజీల బియ్యాన్ని అందించిన సుర్వి నరసింహ గౌడ్

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 18

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఒకటో వార్డు తాళ్లసింగారం గ్రామంలో నాగిళ్ల మీనయ్య చనిపోవడం జరిగింది. చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి 100 కేజీల బియ్యం అందించడం జరిగింది. తనంతరం మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు.ప్రజా సేవ చేయడమే నా లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ కృష్ణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొనకొండ బాలయ్య, నల్ల గణేష్ యాదవ్, సరిపల్లి మారయ్య, దొనకొండ జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపల్లి శ్రీశైలం, సుక్క నరసింహ, దొనకొండ యాదయ్య, సుక్క శంకరయ్య, దొనకొండ చింటూ, గ్రామ పెద్దలు దొనకొండ శంకరయ్య, నాగిళ్ల మహేష్,దొనకొండ పెంటయ్య, నాగిళ్ళ రామచంద్ర, దొనకొండ రామచంద్రం, నాగిళ్ల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు...



# లగేజీ క్యారియర్ ఈ- బైక్.. స్వాపబుల్ బ్యాటరీ టెక్నాలజీతో.. వ్యాపారులకు బెస్ట్ ఆప్షన్

మరో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనం మన దేశ మార్కెట్లో లాంచ్ అయ్యేందుకు సిద్ధమైంది. బెంగళూరుకు చెందిన ఈమొబి స్టార్టప్ నుంచి కొత్త ఎలక్ట్రిక్ టూ వీలర్ రానుంది. లాస్ట్ మైల్ కనెక్టివిటీ మీ ఫోకస్ పెడుతూ ఈమొబి క్యారీ పేరిట కొత్త బైక్ లాంచ్ కానుంది. అయితే ఈ గ్రాండ్ లాంచ్ కన్నా ముందే భారత్ మొబిలిటీ ఎక్స్ పో 2024లో దీనిని ప్రదర్శించింది. ఈ నేపథ్యంలో ఈ బైక్ కు సంబంధించిన స్పెసిఫికేషన్లు, ఫీచర్లు, ధర వంటి పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.మరో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనం మన దేశ మార్కెట్లో లాంచ్ అయ్యేందుకు సిద్ధమైంది. బెంగళూరుకు చెందిన ఈమొబి స్టార్టప్ నుంచి కొత్త ఎలక్ట్రిక్ టూ వీలర్ రానుంది. లాస్ట్ మైల్ కనెక్టివిటీ మీ ఫోకస్ పెడుతూ ఈమొబి క్యారీ పేరిట కొత్త బైక్ లాంచ్ కానుంది. అయితే ఈ గ్రాండ్ లాంచ్ కన్నా ముందే భారత్ మొబిలిటీ ఎక్స్ పో 2024లో దీనిని ప్రదర్శించింది. ఈ నేపథ్యంలో ఈ బైక్ కు సంబంధించిన స్పెసిఫికేషన్లు, ఫీచర్లు, ధర వంటి పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.




# ఓటీటీలో పరేషాన్..

నాటకరంగ అనుభవంతో వెండితెరపై తనదైన ముద్ర వేస్తున్నాడు తెలంగాణ నటుడు తిరువీర్ . ఈ యువకుడు 'జార్జ్ రెడ్డి', 'పలాస', 'మల్లేశం' తదితర చిత్రాలతో మంచి నటుడిగా గుర్తింపు తెచ్చుకుని.. ఇటీవలే మసూద సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టందుకున్నాడు. తాజాగా ఈ యంగ్ హీరో నటించిన చిత్రం 'పరేషాన్'. రూపక్ రొనాల్డ్ సన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాకు సురేష్ ప్రొడక్షన్స్ ద్వారా దగ్గుబాటి హీరో రానా సమర్పకుడిగా వ్యవహరించారు. తెలంగాణలోని ఓ గ్రామంలో స్నేహితుల మధ్య జరిగే సంఘటనల నేపథ్యంలో వచ్చిన ఈ సినిమా ఫన్ ఎంటర్ టైనర్‌గా ఆలరించి మంచి విజయం సొంతం చేసుకుంది. ఈ చిత్రం తాజాగా ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుంది. ఈ సినిమా హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫాం సోనీలివ్ దక్కించుకున్న విషయం తెలిసిందే. కాగా నేటి నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ కానుండగా.. చెప్పిన డేట్ కంటే ముందే నిన్నరాత్రి సోనీలివ్ ఈ సినిమాను విడుదల చేసింది. ఈ విషయాన్ని తెలుపుతూ.. "ఇబ్బందులు 'పరేషాన్' అనే పేరు పెట్టుకుని వచ్చేసాయి. పల్లెటూరి జీవితంలోని హ్యాపీనెస్‌ను ఎంజాయ్ చేయండి. రానా దగుబట్టి సమర్పిస్తున్న 'పరేషాన్' ఇప్పుడు సోనీ లీవ్‌లో ప్రసారం అవుతుందంటూ" సోషల్ మీడియాలో రాసుకొచ్చింది. దీనితోపాటు ఓ వీడియోను జత చేసింది.



## సూపర్ క్రేజీ కాంబినేషన్..!

నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో తమిళ సూపర్‌స్టార్ రజినీకాంత్ నటిస్తోన్న జైలర్ ఆగస్టు 10న థియేటర్లలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా విడుదల కాకముందే రజినీకాంత్ నుంచి మరో సినిమా అప్‌డేట్ కూడా అభిమానుల్లో జోష్ నింపుతోంది. ఇంతకీ ఆ క్రేజీ ప్రాజెక్ట్ ఏంటనేది ఇప్పటికే అర్థమై ఉంటుంది. జై భీమ్ ఫేం టీజే జ్ఞానవేళ్ డైరెక్షన్‌లో రాబోతున్న తలైవా 170 . ఈ క్రేజీ మూవీలో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ కీలక పాత్రలో నటిస్తుండగా.. మేకర్స్ ఓ స్పెషల్ రోల్ కోసం న్యాచురల్ స్టార్ నానిని కూడా సంప్రదించారని ఓ వార్త బయటకు వచ్చింది. తాజాగా మరో ఇంట్రెస్టింగ్ డెవలప్ మెంట్ మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తోంది. ఇందులో మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ కూడా భాగస్వామ్యం కాబోతున్నాడు. అంతేకాదు కోలీవుడ్ బ్యూటీ మంజువారియర్ కీ రోల్‌లో మెరవనుంది. నటీనటుల వివరాలపై లైకా ప్రొడక్షన్స్ టీం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ లెక్కన తలైవా 170లో కనిపించబోయే నటీనటులంతా పాన్ ఇండియా క్రేజ్ ఉన్నవారే కావడంతో.. టీజే జ్ఞానవేళ్ ఈ సారి భారీ స్కెచ్ వేశాడని తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు. ఇక ఒకే సూపర్ స్టార్, మెగాస్టార్, న్యాచురల్ స్టార్‌తోపాటు ఫహద్ ఫాసిల్ కనిపించబోతున్నారన్న అప్‌డేట్‌తో సినిమాపై అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి.



## మంచు మనోజ్ టాక్ షో..

మంచు ఫ్యామిలీ నుంచి హీరోగా ఎంట్రీ తనకంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకున్నాడు రాకింగ్ స్టార్ మంచు మనోజ్. ఈ టాలెంటెడ్ యాక్టర్ సిల్వర్ స్క్రీన్‌పై కనిపించక చాలా కాలమే అవుతుంది. మంచు మనోజ్ ప్రస్తుతం డెబ్యూ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డితో 'అహం బ్రహ్మాస్మి' టైటిల్‌తో సినిమా చేస్తున్నాడు. దీంతోపాటు మంచు మనోజ్ మనం మనం బరంపురం.. (క్యాప్షన్) కూడా ప్రకటించాడు. డెబ్యూ డైరెక్టర్ వరుణ్ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో డార్క్ కామెడీ–హై ఆక్టేన్ థ్రిల్లింగ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉండబోతుంది. సినిమా అనౌన్స్ మెంట్ పోస్టర్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఇటీవలే భూమా మౌనికారెడ్డిని వివాహం చేసుకున్నాడు మనోజ్. ఇదిలా ఉంటే మంచు మనోజ్‌కు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఓ టాక్ షోకు హోస్ట్‌గా వ్యవహరించబోతున్నాడట. ఓటీటీ ప్లాట్‌ఫాం ETV Winలో రాబోతున్న ఈ టాక్ షోను అగ్ర చిత్ర నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెరకెక్కించనుందట. త్వరలోనే షూటింగ్ కూడా షురూ కానుందని ఫిలిం నగర్ సర్కిల్ టాక్. ఇప్పటికే చాలా టాక్ షోలు అభిమానులను ఎంటర్‌టైన్ చేస్తుండగా.. మంచు మనోజ్ ఎలాంటి బ్యాక్ డ్రాప్‌లో షో చేయబోతున్నాడన్నది తెలియాల్సి ఉంది. ఇదిగో నా కొత్త సినిమా ప్రకటిస్తున్నా. మీ అందరికీ క్రేజీ అనుభవాన్ని అందించే క్రేజీ సినిమా What The Fish.. అంటూ చాలా రోజుల క్రితం అప్‌డేట్ ఇచ్చిన సినిమా షూటింగ్ వివరాలు, ఎప్పుడు రిలీజ్ అనేది మాత్రం సస్పెన్స్‌లో పెట్టాడు. ఈ క్రేజీ న్యూస్‌పై రాబోయే రోజుల్లో ఏదైనా అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలంటున్నారు సినీ జనాలు.



## నాకెప్పుడో పెళ్లయిపోయింది

అగ్ర కథానాయిక రష్మిక మందన్నలో హాస్య చతురత చాలా ఎక్కువ. ఈ అమ్మడు ఎవరితో సంభాషించినా చక్కటి ఛలోక్తులు విసురుతూ నవ్వించే ప్రయత్నం చేస్తుంటుంది. ప్రస్తుతం ఈ భామ తెలుగు, హిందీ భాషల్లో వరుస చిత్రాలతో బిజీగా ఉంది. ఇటీవల ముంబయిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాత్రికేయులు తన పెళ్లి గురించి అడిగిన ప్రశ్నకు సరదాగా సమాధానమిచ్చిందీ భామ. తనకు నరుటో అనే వ్యక్తితో ఎప్పుడో పెళ్లయిపోయిందని, అతన్నే జీవితకాలం ప్రేమిస్తుంటానని బదులిచ్చింది. రష్మిక సమాధానంతో అక్కడున్న వారంతా అయోమయానికి గురయ్యారు. అసలు ఎవరీ నరుటో అంటూ చర్చించుకున్నారు. సదరు వ్యక్తి జపనీస్ వెబ్‌సిరీస్ 'నరుటో'లో టైటిల్ రోల్‌ను పోషించిన హీరో అని తెలుసుకొని రష్మిక మందన్న సెన్సాఫ్ హ్యూమర్‌ను మెచ్చుకోకుండా ఉండలేకపోయారు. 'నరుటో' వెబ్ సిరీస్ ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం సంపాదించుకుంది. తాను కూడా ఈ సిరీస్ అభిమానినని రష్మిక మందన్న తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా పోస్టర్లను పంచుకుంది. అవకాశం వస్తే నరుటో ప్రేయసి పాత్రలో నటించాలనుందని ఓ సందర్భంలో తెలిపింది. ప్రస్తుతం రష్మిక మందన్న తెలుగులో 'పుష్ప–2' 'రెయిన్ బో' చిత్రాల్లో నటిస్తున్నది.



## ప్రేమమ్ కాంబినేషన్ వన్స్‌మోర్

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న డ్యాన్సింగ్ క్వీన్స్‌లో ఒకరిగా నిలిచింది కోలీవుడ్ భామ సాయిపల్లవి . డ్యాన్సర్‌గా, నటిగా ఇండస్ట్రీలో తనకంటూ స్పెషల్ ఇమేజ్ సొంతం చేసుకుంది. 2015లో రొమాంటిక్ లవ్ డ్రామాగా తెరకెక్కిన ప్రేమమ్‌లో హీరోయిన్‌గా నటించి సూపర్ పాపులారిటీ తెచ్చుంది. మలర్ పాత్రలో మెరిసిన సాయిపల్లవి కొరియోగ్రఫర్‌గా కనిపించింది. నివిన్ పాలీ, సాయిపల్లవి కాంబోలో వచ్చిన ఈచిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డుల వర్షం కురిపించడమే.. తెలుగులో కూడా రీమేక్ అయింది. ఈ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై నివిన్ పాలీ సాయిపల్లవి జోడీకి అద్భుతమైన క్రేజ్ వచ్చింది. టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచిన ఈ ఇద్దరి కాంబోలో మరో సినిమా వస్తుందంటే ఎలా ఉంటుంది. ఆ అప్‌డేట్ ఇప్పుడు మూవీ లవర్స్‌లో జోష్ నింపుతోంది. ఈ ఎవర్‌గ్రీన్ కాంబో మరో ప్రాజెక్టులో మెరవబోతున్నారు. రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రానికి ఎస్ థమన్‌మ్యూజిక్ అందిచబోతున్నారు. గతేడాది గార్గి సినిమాతో మంచి హిట్ అందుకున్న సాయిపల్లవి ప్రస్తుతం శివకార్తికేయన్ నటిస్తోన్న ఎస్‌కే 21లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలోఈ చిత్రంలో విశ్వరూపం ఫేం రాహుల్ బోస్ ఇందులో విలన్‌గా నటిస్తున్నాడు.

## బర్త్ డే విషెస్‌తో తంగలాన్ లుక్



మంత్రముగ్దులను చేసే అందం, క్యూట్ క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో సోషల్ మీడియాను షేక్ చేసే భామలు ఇండస్ట్రీలో చాలా మందే ఉన్నారు. ఈ జాబితాలో టాప్ ప్లేస్‌లో ఉంటుంది మలబార్ సోయగం మాళవిక మోహనన్ . పొట్టి డ్రెస్‌లో, చీరకట్టులో, ట్రెండీ కాస్ట్యూమ్స్‌లో.. ఇలా ఏ లుక్‌లోనైనా అందరినీ ఇంప్రెస్ చేయాలంటే మాళవిక తర్వాతే ఎవరైనా అని ఆమె సోషల్ మీడియా ఫాలోయింగ్ చూస్తే తెలిసిపోతుంది. విజయ్ నటించిన మాస్టర్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది. తమిళం, మలయాళం, హిందీతోపాటు తెలుగులో సూపర్ క్రేజ్ సంపాదించుకున్న మాళవిక మోహనన్ నెట్టింట పోస్ట్ పెట్టిందంటే చాలు.. నెటిజన్లు నిద్రపోవడం కష్టమే. ఎప్పటికప్పుడూ మెస్మెరైజింగ్ లుక్‌తో మెరిసిపోతూ.. అందరినీ ఫిదా చేస్తున్న మాళవిక మోహనన్ పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా నెటిజన్లు, మూవీ లవర్స్, ఫాలోవర్లు, అభిమానులు మలబార్ భామకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## తమన్ మళ్లీ దొరికిపోయాడు..

టాలీవుడ్ లో వరుస సినిమాలు చేయడమే కాదు.. వరుసగా ట్రోలింగ్‌కు గురయ్యే మ్యూజిక్ డైరెక్టర్ కూడా తమన్ ఒక్కడే. దేవిశ్రీ ప్రసాద్‌ను కూడా అప్పుడప్పుడు టార్గెట్ చేస్తారు కానీ ట్రోలర్స్ ముందుగా ఫోకస్ చేసేది మాత్రం తమన్ పైనే. మనోడి సాంగ్ కొత్తగా ఏదైనా విడుదలైంది అంటే చాలు.. వెంటనే అది ఎక్కడి నుంచి కాపీ కొట్టాడు అంటూ ఆరా తీస్తుంటారు. ఒకవేళ నిజంగానే అది ఒరిజినల్ సాంగ్ అయినా కూడా తమన్‌కు ట్రోలింగ్ తప్పదు. దానికి ఆయన కూడా అలవాటు పడిపోయాడు. ఒకప్పుడు సీరియస్‌గా తీసుకునే వాణ్ని కానీ.. ఇప్పుడు మాత్రం చాలా కామెడీగా తీసుకుంటాను.. చూసి ఎంజాయ్ చేస్తున్నాను అంటున్నాడు తమన్. తాజాగా రామ్ హీరోగా బోయపాటి శ్రీను తెరకెక్కిస్తున్న స్కంద సినిమాలోని పాట విడుదలైంది. ఇంగ్లీష్ రాప్‌తో మొదలైన ఈ పాట జై లవకుశ సినిమాలోని ట్రింగ్ ట్రింగ్ మ్యూజిక్ నుంచి కాపీ కొట్టాడు అంటూ తమన్ ను ట్రోల్ చేస్తున్నారు ఇప్పుడు. ఫస్ట్ వచ్చే బీట్ మొత్తం ఎన్టీఆర్ పాట మాదిరే ఉంటుంది. దాంతో అదే బీట్ కాస్త మార్చి ఇప్పుడు రామ్ సినిమా కోసం తమన్ వాయించేశాడు అంటూ ఆయన్ని వాయిస్తున్నారు పాపం.



## పవన్ కళ్యాణ్, బండ్ల గణేశ్ మధ్య దూరం



ఇండస్ట్రీలో పవన్ కళ్యాణ్‌కు అభిమానులు కాదు భక్తులే ఉన్నారు. అలాంటి భక్తుల్లో నెంబర్ వన్ బండ్ల గణేశ్. పవన్ గురించి చెప్పమంటే రోజులకు రోజులు చెప్తూనే ఉంటాడు. తనకు గబ్బర్ సింగ్ లాంటి సినిమా ఇచ్చాడని పవన్ కళ్యాణ్‌ను జీవితాంతం దేవుడిని చేశాడు గణేశ్. అలాంటి దేవుడికి ఈ భక్తుడు దూరమవుతున్నాడని సోషల్ మీడియాలో ప్రచారం జోరుగా జరుగుతుంది. ఆ భగవంతుడికి ఈ భక్తుడిని దూరం చేసింది మధ్యలో ఒక దర్శకుడు అంటూ ఆ మధ్య బండ్ల గణేశ్ స్వయంగా ఒక ట్వీట్ చేశాడు. అప్పట్లో అతి పెద్ద దుమారమే రేపింది ఆ ట్వీట్. ఆ దర్శకుడు త్రివిక్రమ్ అని ప్రచారం కూడా జరిగింది. చాలా రోజులుగా పవన్‌కు దూరంగానే ఉన్నాడు బండ్ల గణేశ్. మళ్లీ తన దేవుడితో సినిమా చేస్తానని చాలాసార్లు అనౌన్స్ చేస్తున్నాడు.. కానీ పవన్ డేట్స్ ఇచ్చే మూడ్‌లో లేనట్టు కనిపిస్తున్నాడు. అంతే కాదు రాజకీయంగా కూడా పవన్ కళ్యాణ్ వెంట కాకుండా మరో పార్టీలో ఉన్నాడు బండ్ల గణేశ్. దాంతో తన పనుల్లో తాను బిజీ అయిపోయాడు ఈ నిర్మాత. ఇప్పుడు పవన్ కళ్యాణ్ గురించి ఆలోచించే తీరిక కూడా బండ్ల గణేశ్‌కు లేదు. మంచి కథ దొరికినప్పుడు మళ్లీ వరుస సినిమాలు నిర్మిస్తానని చెప్తున్న బండ్ల గణేశ్ ప్రస్తుతానికి తన వ్యాపారంతో బిజీగా ఉన్నాడు. ఇవన్నీ పక్కన పెడితే పవన్ కళ్యాణ్ ఫంక్షన్ అంటే కచ్చితంగా బండ్ల గణేశ్ అందరికంటే ముందే ఉంటాడు. కానీ మొన్న జరిగిన బ్రో ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో బండ్ల గణేశ్ కనిపించలేదు. త్రివిక్రమ్ వస్తే బండ్ల రాడు అని సోషల్ మీడియాలో ప్రచారం బాగానే జరిగింది. కానీ ఆ వేడుకలో త్రివిక్రమ్ కూడా కనిపించలేదు. త్రివిక్రమ్ రాకపోయినా కూడా బండ్ల గణేశ్ రానే లేదు. దీన్నిబట్టి దేవుడితో భక్తుడికి దూరం బాగానే పెరిగింది అనే విషయం అర్థం అవుతుంది.

## పాన్ ఇండియా హీరో సినిమాలో ఛాన్స్

తెలుగులో వచ్చిన నాగార్జున 'ది ఘోస్ట్', 'బుట్టబొమ్మ' వంటి చిత్రాల్లో ఓ లీడ్ యాక్ట్రస్‌గా నటించింది. తెలుగులోనే కాకుండా మలయాళంలోనూ కథానాయికగా నటించడం మొదలెట్టింది. అయితే తెలుగులో ఆ అమ్మడు నటించిన బుట్ట బొమ్మ చిత్రం ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. దీంతో మళ్లీ ప్రయత్నాలను వేగవంతం చేసింది. ఎట్టకేలకు తమిళంలో ఒక అవకాశాన్ని అందుకుంది. నటుడు ధనుష్ తన 50వ చిత్రంలో కథానాయకుడిగా నటిస్తూ స్వీయ దర్శకత్వం వహిస్తున్న విషయం తెలిసిందే. సన్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తున్న ఇందులో నటుడు ఎస్‌జే సూర్య, సందీప్ కిషన్, కాళిదాసు, జయరాం నటి దసరా విజయం అపర్ణ బాలమురళి ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రం కోసం చైన్నె, ఈసీఆర్ రోడ్ లో 500 ఇళ్లతో భారీసెట్ ను వేస్తున్నారు. జైలర్ చిత్రం విడుదల తర్వాత ఈ చిత్రానికి సంబంధించిన అప్‌డేట్‌ను వెల్లడించే అవకాశం ఉంది. ఈ భారీ చిత్రంలో నటి అనికా సురేంద్రన్ ముఖ్య పాత్రలో నటించనున్నట్లు తాజా సమాచారం. మొత్తం మీద కొంచెం ఆలస్యమైనా మంచి చిత్రంలో నటించే అవకాశాన్ని ఈ చిన్నది కొట్టేసిందన్న మాట.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038